ANDHRA JYOTI, VIJAYAWADA Regd No H 543

ఉదయం ★★★ Telephones 74212, 74343

ప్రకటన

మా కంపెనీ సేల్స్ రిప్రజెంటేటివ్ శ్రీ ముత్యాల సత్యనారాయణ (S/o. వీరాస్వామినాయుడు)గారు తే. 10-8-1972 తేదీన రాజీనామా చేసివున్నారు. ఆ తేదీ నుండి నిజం ముత్యాల సత్యనారాయణగారు మా కంపెనీ తరఫున జరుపు ఎటువంటి లావాదేవీకైనను మేము బాధ్యులము కాము.

ఇట్లు,

ది అసోసియేటెడ్ కాటన్ టేప్ ఇండస్ట్రీస్ మార్కెటింగ్ కంపెనీ, పాలకొల్లు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

అమ్మబడును

1959 మోడల్ మారిస్ ఆక్సిలియా ఇంటర్ కండిషన్‌లో వున్నది అమ్మబడును.

వివరములకు :
నిర్మల సర్ట్ హౌజరు మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
వి. రాంబాబెడ్డి, మేనేజింగ్ పార్టనరు,
ట్రంక్ రోడ్, నెల్లూరు.
ఫోనులు : 795 & 796

122587

సంపుటి 13 :: సంచిక 86 | విజయవాడ, సెప్టెంబరు 26, 1972 మంగళవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో ముఖ్యమంత్రి పర్యటన సమాప్తం

డిసెంబర్‌లోగా దుర్భిక్ష నివారణ కార్యక్రమాలు పూర్తి చేయాలని సత్యవేడు సభలో విజ్ఞప్తి



"అపూర్వ కుస్తీ ప్రదర్శనం"

ధరల పెరుగుదలను అదుపుచేసే మార్గాలను గురించి చర్చించడానికి ఈ నెల 30 వ తేదీన కాంగ్రెసు ముఖ్యమంత్రులు సమావేశం కానున్నారు.

ఉపాధి కల్పించే పథకాలకు ప్రాముఖ్య మివ్వాలని సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25—

రాష్ట్రంలో దుర్భిక్ష నివారణ కార్యక్రమాలలో సమితి అధ్యక్షులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ప్రతి ఒక్కరూ శ్రద్ధతో పనిచేయాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సత్యవేడు సభలో విజ్ఞప్తిచేశారు. డిసెంబర్‌నాటికి ఈ కార్యక్రమాలు పూర్తి చేయాలని ఆయన కోరారు.

కరవు నివారణ పథకాలను విజయవంతంగా నిర్వహించడానికి అందరు విభేదాలను విస్మరించి తీవ్రకృషి చేయాలని ఆయన సూచించారు.

ప్రజలు ఆత్మవిశ్వాసంతో పరిస్థితిని ఎదుర్కొని, అధికారులతో సహకరించి సంమీ భావంతో పని చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

నిధులు ఎంత అవసరమయినా అందచేస్తామని, అయితే వాటిని సక్రమంగా వినియోగించుకొనవలసిన బాధ్యత, దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రజలదేనని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నిన్న ఇవాళ నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి తాలూకా, చిత్తూరు జిల్లాలోని పుత్తూరు, సత్యవేడు తాలూకాలలో పర్యటించారు.

పుత్తూరు, నగరి, ఏకాంబర కుప్పం, పిచ్చాటూరు, సత్యవేడులలో ప్రసంగించారు.

శ్రీ నరసింహారావు కాళహస్తిలో శ్రీకాళేశ్వరదేవాలయం దర్శించారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ మాధవరావు దేవాలయ గౌరవ మర్యాదలతో ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

ఏకాంబరకుప్పం వద్ద ముఖ్యమంత్రికి శ్రీ కె. గోపాలనాయుడు, సమితి అధ్యక్షులు శ్రీ గోపాలరావు ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఈ గ్రామం—రక్షిత మంచి నీటి పథకానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

నగరివద్ద పంచాయతీ సమితి కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. జూనియర్ కాలేజి అవరణలో ఒక బహిరంగ సభలో ప్రసంగించారు.

పిచ్చాటూరు గ్రామంలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. బహిరంగసభలో ప్రసంగించారు.

దుర్భిక్ష పరిస్థితులను నిర్మూలించడంలో పూర్తి సహాయం చేస్తామని హామీనిచ్చారు.

సత్యవేడువద్ద ప్రకాశంపంతులు టెలీ మార్కెట్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ సభకు మంత్రి శ్రీ కె. గోపాలనాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. భాస్కర రెడ్డి ముఖ్యమంత్రికి, మంత్రికి స్వాగతం చెప్పారు.

సర్పంచ్ శ్రీ ఎమ్. సుబ్రహ్మణ్యం సన్మానపత్రం సమర్పించారు.

దుర్భిక్ష నివారణ చర్యల సందర్భంగా అవసరాలను కలెక్టర్‌కు చెప్పుకొనాలని ముఖ్యమంత్రి సూచించారు.

దాపుల త్రవ్వకం, చెరువుల త్రవ్వకం, రోడ్ల నిర్మాణం కార్యక్రమాలవల్ల ఉపాధి సౌకర్యాలు ఎక్కువగా లభిస్తాయని, అందువల్ల అట్టి కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తారని శ్రీ నరసింహారావు చెప్పారు.

ఈ కార్యక్రమం అమలుకు డిసెంబర్ వరకు అవకాశమిచ్చినట్టు ఆయన చెప్పారు.

సమితి అధ్యక్షులు శ్రీ వేణుగోపాలరెడ్డి స్వాగతపత్రం సమర్పించారు.

సత్యవేడునుంచి ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని మద్రాసు మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళారు.

లోకం తీరు

"ఈ రూట్‌లో సిటీబస్ రాదని నన్ను తీసుకువచ్చి, మీరు పారిపోతున్నారా? ఇంటికి పదండి. మీ పని చెబుతాను!"

చైనా-జపాన్‌ల మధ్య సాధారణ సంబంధాలు

ఏర్పాటుకు తొలి చర్చలలో ఉభయ దేశాల ప్రధాన మంత్రుల సమ్మతి

టోక్యో, సెప్టెంబర్. 25—

జపాన్ - చైనాల మధ్య సాధారణ సంబంధాలు ఏర్పాటు చేసుకొనడానికి నేడు పీకింగ్‌లో జరిగిన మొదటి సమావేశంలో జపాన్ ప్రధాని కకూయి తనాకా, చైనా ప్రధాని చౌ-ఎన్-లై అంగీకరించినట్టు క్యోడో వార్తా సంస్థ తెలియజేసింది.

జపాన్-చైనాల మధ్య శతాబ్దంనుంచి వున్న వైరానికి స్వస్తిచెప్పే ఉద్దేశంలో ప్రధాని కకూయి తనాకా ఆరు రోజులు చైనాలో పర్యటించే నిమిత్తం నేడు పీకింగ్ వచ్చారు.

చైనా ప్రధాని చౌఎన్-లైతో తనాకా జరిపే సుదీర్ఘమైన చర్చలు ఉభయ దేశాల మధ్య సంబంధాలలో మారిన శకానికి దారితీయగలవని భావిస్తున్నారు.

జపాన్ ప్రధాని ప్రత్యేక విమానంలో పీకింగ్‌లో దిగినప్పుడు వాతావరణం ఉల్లాసకరంగా వున్నది.

చౌ ఎన్-లై నాయకత్వాన చైనీయులు తనాకాకు ఘనమైన స్వాగతం చెప్పారు. ప్రధానులు ఇరువురు కరదాలనం చేసుకున్నారు. చైనాలో పర్యటిస్తున్న మొదటి జపాన్ ప్రధానికి చౌ ఎన్-లై శుభాకాంక్షలు తెలిపారు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మొట్టమొదటిసారిగా జపాన్ ఏకాకాన్ని పీకింగ్‌లో ఎగురవేశారు.

విదేశాంగ మంత్రి మసయోషి ఓహిరాతో కలిసి వచ్చిన తనాకాకు స్వాగతం చెప్పిన వారిలో చైనా విదేశాంగ మంత్రి చిహెన్‌ఫీ, జాతీయ ప్రజాసంఘం స్థాయీసంఘం ఉపాధ్యక్షులు కువోమోజో చైనా-జపాన్ మైత్రీ సంఘం గౌరవాధ్యక్షులు లియావో చెన్‌చి ప్రభృతులు వున్నారు.

తనాకాకు సైనిక వందనం కావించారు. జపాన్ ప్రధానికి స్వాగతం చెప్పిన వారిలో మొత్తం 53 మంది అధికారులు వున్నారు. గౌరవ వందనంచేసిన సైనికులు 360 మంది వున్నారు.

విమానాశ్రయం నుంచి తనాకా బృందం ప్రధాన వీధులద్వారా పీకింగ్ పశ్చిమ శివారులోని గెస్ట్ హౌస్‌కు ఊరేగింపుగా వెళ్ళారు.

విమానాశ్రయంవద్ద జపాన్ పతాకాన్ని, మావోసేటుంగ్ లొమ్మును, చైనా పతాకానికి మర్యగ ఎగురవేశారు.

జపాన్ ప్రధాని గెస్టు హౌస్‌కు చేరుతూ వుండగా దారిలో అక్కడక్కడా ప్రజలు గుమిగూడి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

(మిగతా 3 వ పేజీలో)

అయిదుగురు ఉగ్రవాదుల మరణం

నరసంపేట తాలూకాలో పోలీసులతో ఘర్షణలో

వరంగల్లు, సెప్టెంబరు 25— వరంగల్లు జిల్లా నరసంపేట తాలూకా గోపాల్‌పూర్ అడవి ప్రాంతంలో గతరాత్రి జరిగిన సంఘర్షణలో పోలీసుల కాల్పులవల్ల అయిదుగురు ఉగ్రవాదులు చనిపోయారు.

పోలీసులకు ఉగ్రవాదులకు మధ్య జరిగిన సంఘర్షణలో ఇది పెద్దదని. ఆ సంఘర్షణలో ఒక నాయకుడితో సహా అయిదుగురు ఉగ్రవాదులు పోలీసు కాల్పులలో చనిపోయినట్టు వరంగల్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ భాస్కరరావు తెలియజేశారు.

ఉగ్రవాదులు నరసంపేట తాలూకాకు చెందిన సీతానగర్, గూడూరు ప్రాంతాలలో పనిచేస్తూ, ప్రజలను బెదరించి వారిలో భయోత్పాతం కలిగిస్తున్నారని ఆయన చెప్పారు.

నరసంపేట అడవి ప్రాంతంలో పోలీసులు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆల్ఫ్రెడ్ అజమాయిషీకింద గాలింపు చర్యలు జరుపుతూఉండగా ఉగ్రవాదులతో ఈ సంఘర్షణ జరిగింది.

పోలీసులు మూడు తుపాకులు, కొంత ఉగ్రవాద సాహిత్యం స్వాధీనం చేసుకొన్నారు.

అక్టోబర్ ఒకటవ తేదీన శ్రీ కామరాజ్ 70వ జన్మదినోత్సవాన్ని, రెండవ తేదీన మహాత్మా గాంధీ 103 వ జన్మదినోత్సవాన్ని జరపడానికి మదురై పట్టణ జిల్లా కాంగ్రెసు కమిటీ నిర్ణయించింది.

హైదరాబాద్‌లో విద్యార్థుల ఆందోళన విరమణ

లోగడ రేట్లు కొనసాగింపుకు రాష్ట్ర రవాణా శాఖామంత్రి, ఆర్. టి. సి. సమ్మతి

హైదరాబాద్, సెప్టెంబర్ 25—

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి, విద్యార్థుల కార్యాచరణ సమితి అధికార ప్రతినిధి శ్రీ జమీల్ పాషా నేటి రాత్రి చేసిన ఒక ప్రకటనలో నగరంలో బస్‌చార్జి రేట్ల హెచ్చింపుపట్ల నిరసన సూచకంగా విద్యార్థులు నాలుగు రోజులక్రితం ప్రారంభించిన ఆందోళనను విరమించుకున్నట్టు తెలియచేశారు.

అధికారులు, విద్యార్థి ప్రతినిధుల మధ్య నేడు తొమ్మిది గంటల సేపు జరిగిన సుదీర్ఘ చర్చలలో ఉభయులు ఒక ఒప్పందానికి రావడం వల్ల విద్యార్థులు తమ ఆందోళనను వెంటనే విరమించుకోనడానికి నిశ్చయించినట్టు ప్రకటనలో తెలుపబడినది.

ఈ చర్చలలో మంత్రి శ్రీ కె. ప్రభాకర రెడ్డి అధికారులు ఒక పక్క, విద్యార్థి ప్రతినిధులు మరొక పక్క పాల్గొన్నారు.

ఉభయుల మధ్య జరిగిన ఈ ఒప్పందం దృష్ట్యా మొదటి రెండు స్టేజీలకు మినహా మిగిలిన వాటి విషయంలో పాత రేట్లు కొనసాగించడానికి ఆర్. టి. సి. అధికారులు అంగీకరించినట్టు తెలుస్తున్నది.

విద్యార్థులకు పాతరేట్లే ప్రకారం నెలవారీ బస్‌పాసులు యివ్వడం జరుగుతుంది. సాయం కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు కూడా ఈ కన్సెషన్ సౌకర్యాన్ని రద్దుచేయడం జరుగుతుంది.

నెలవారీ కన్సెషన్ పాసులు కొనుక్కోలేని విద్యార్థులు వారు చదివే విద్యాసంస్థల అధికారులు విత్తం బస్ పాసులు యివ్వడం జరుగుతుంది.

మొదటి బస్‌స్టేజి దూరాన్ని రెండు కిలోమీటర్లనుంచి మూడు, కిలోమీటర్ల దూరం పెంచి ఆ దూరానికి బస్ టిక్కెట్ చార్జీని 10 పైసలకు నిర్ణయించడం జరుగుతుంది. ఆ తర్వాత కిలోమీటర్ ఒకటికి 10 పైసలు చొప్పున బస్‌చార్జులు పదూలు చేస్తారు.

ఆ మీదట పాత చార్జీ రేట్లను పెంచడం వుండదు.

విద్యార్థులకు ఇప్పుడు ఇవ్వబోయే కొత్త కన్సెషన్‌పాసులపై ఏ రూటులో నైనా ప్రయాణించవచ్చు. ఇంతకు ముందు వారికి ఈ అవకాశం లేదు.

స్కాలర్‌షిప్‌లు వున్న విద్యార్థులకు కూడా ఈ కన్సెషన్‌పాస్ సౌకర్యాలకు అర్హులు అవుతారు.

విద్యార్థులపై లాఠీచార్జి

బస్ చార్జీలు పెంచినందుకు నిరసనగా జంట నగరాల విద్యార్థులు తరగతులను బహిష్కరించడం ప్రారంభించి నేడు ఎనిమిదవరోజు.

పోలీసులు నేడు రెండవసారిగా ఇక్కడ సిటీ సైన్సు కాలేజీలో విద్యార్థులపై లాఠీ చార్జి చేశారు.

ఈ విషయాన్ని కాలేజి ప్రిన్సిపాల్, ఆంధ్రజ్యోతి ప్రతినిధికి ఫోన్ ద్వారా తెలియచేశారు.

లాఠీచార్జి జరిగిన కొందరు విద్యార్థులు గాయపడినట్టు వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి పంపినట్టు ఆయన చెప్పారు.

పోలీసులు లోపల ఆవరణలోకి అనుమతి లేకుండా ప్రవేశించినందుకు నిరసన తెలుపుతూ పోలీసు కమిషనరేట్ ఎదుట ఒక వేల ప్రజానీకం ప్రిన్సిపాల్ తెలిపారు.

విమాన ప్రమాదం

హైదరాబాద్ సమీపంలో

హైదరాబాద్, సెప్టెంబరు 25— నల్లగొండ జిల్లా టీబీనగర్ పోలీసుస్టేషన్ పరిధులోని ఇండియాల్ గ్రామం సమీపాన ఒక బి.ఎ.ఎస్. విమానం నేటి ఉదయం 10 గంటలకు కూలిపోయింది.

ప్రమాదానికిలోనైన ఈ విమానంలో వున్నవారంతా ప్రమాదం నుంచి సురక్షితంగా తప్పించుకున్నారు. అయితే విమానం మాత్రం దెబ్బతినిపోయిందని ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ప్రమాదానికి లోనైన ఈ విమానం ఏ సమయానికి చెంగల్పట్టు ఇక్కడికి అధికార వార్తలో స్పష్టంగా లేదు. అయితే విమానంలో వున్నవారు ఇద్దరే కాబట్టి ఇది పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశించి బయలుదేరినదని భావిస్తున్నారు.

హైదరాబాద్ సమీపాన నాలుగు రోజుల వ్యవధిలో సంభవించిన ఈ విమాన ప్రమాదం రెండవది. ఈ నెలలో జరిగిన విమాన ప్రమాదాలలో ఇది మూడవది అని చెప్పబడుతున్నది.

ఈ నెల 22 వ తేదీన ఒక ట్రెయినర్ విమానం అరూర్ గ్రామం సమీపాన కూలిపోయింది.

తొలుత (అనగా సెప్టెంబర్ 12 వ తేదీన) ఒక సింగిల్ సీటర్ విమానం హైదరాబాదు సమీపాన ప్రమాదానికి గురి అయినది.

అఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం రాజీనామా

కాబూల్, సెప్టెంబర్ 25— ప్రధాని దాక్టరు అబ్దుల్ జహీర్ ఎంపరక్యాన వున్న అఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం గతరాత్రి రాజీనామా ఇచ్చినట్టు ఇక్కడ ప్రకటించారు.

గత సంవత్సరం జూన్ 8 వ తేదీన పదవీస్వీకారం చేసిన దాక్టర్ జహీర్, అనారోగ్య కార్యక్రమాలను కొనసాగించడంలో తన ప్రభుత్వం ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని, అందువల్ల కొనసాగజాలదని చెప్పారు. మధ్య ఆసియాస్థాలో పలాది ప్రజలు గురైన దుర్భిక్షం, దుర్భిక్షపు ప్రధాన కారణమని అయన చెప్పారు.

రాజీనామాను ఆంగీకరించినట్టు రాజు జహీర్ షా ఇంకా ప్రకటించవలసి ఉంది.

బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 25— అఖిల భారతీయ అధికారసంఘం అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఢిల్లీనుండి ఇక్కడికి తిరిగి వచ్చారు. ఆయనకు విమానాశ్రయంలో పెద్దఎత్తున స్వాగతం లభించింది.

బొంబాయివద్ద విమాన ప్రమాదం సంఘటన

స్వస్థలాలకు 85 మంది ప్రయాణీకుల చేరవేత

బొంబాయి, సెప్టెంబర్ 25— నిన్న ఉదయం జుహూ విమానాశ్రయంలో పొరపాటున దిగిన జాపనీస్ విమానంలోని 85 మంది ప్రయాణీకులను వారు చేరవలసిన ప్రదేశాలకు విన్న రాత్రి మరొక విమానంలో సంపించివేశారు.

ప్రయాణీకులను తీసుకొని వెళ్ళడానికి వచ్చిన ఆ విమానంలో జూర్ సంస్థకు చెందిన నిపుణులు పరిశీలన నిమిత్తం వచ్చారు.

(మిగతా 3 వ పేజీలో)

రాష్ట్రంలో కనివిని ఎరుగని దుర్భిక్షం

ప్రజలు పరిస్థితిని ధైర్యంతో ఎదుర్కొనగలరని ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు విశ్వాసం

మద్రాసు, సెప్టెంబర్ 25—

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలోను కనివిని ఎరుగని దుర్భిక్షం విలయతాండవం చేస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు పేర్కొన్నారు.

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో అయిదు రోజుల పర్యటన అనంతరం ఇక్కడకు వచ్చిన శ్రీ నరసింహారావు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రజలు పరిస్థితిని ధైర్యంగా, విజయవంతంగా ఎదుర్కొనగలరన్న విశ్వాసాన్ని వెల్లడించారు.

ఈ సంవత్సరం రాష్ట్రంనుంచి బియ్యం ఎగుమతులకు తీవ్రమైన విఘాతం కలగవచ్చునని భయపడినట్టు ఆయన చెప్పారు.

ఏటా ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు అరు లక్షల టన్నుల వరకు బియ్యం ఎగుమతి చేస్తూ వుంటుంది.

ఈ సంవత్సరం ధాన్యం ఉత్పత్తిలో పెద్ద తగ్గుదల వుండవచ్చునని. అయితే డిసెంబర్‌లో కోతలు, నూర్పిళ్ళు అయేంత సౌకర్యవంతమని ఈ సదస్సు భావించింది. అందువల్ల, వ్యక్తిగతాన్ని అదుపులో పెట్టడానికి సాంఘికంగా దెబ్బతిన్న వీలుకు మిన్న, ఉపాధి సౌకర్యాలను కల్పించే చర్యలు తీసుకోవాలని కోరింది.

అస్పృశ్యతా నివారణ చట్టాన్ని కఠినంగా అమలు జరపాలని, అన్ని కులాల వారికి ఒకేమాదిరి విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన వారందరికీ వృద్ధాప్య పెన్షన్లు గ్రాంటు చేయాలని, సాంఘిక విద్యను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక విభాగాన్నివ్వాలని, పంచ కులాలవారికి ఏర్పాటు చేయాలని ఈ సదస్సు నిపారుచేసింది.

సమాజపు ఒకటవ తేదీనాటికి ప్రభుత్వం ఈ నిబంధనలను పరిశీలించడం ఎంతైనా అవసరమని ఈ సదస్సు నిపారుచేసింది.

"ఒకే కులంలో వివాహాలపై నివేదం"

ప్రభుత్వానికి హైదరాబాదు సదస్సు విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 25— ఒకే కులానికి చెందిన వారు పెళ్ళి చేసుకొనే దాన్ని చట్టం ద్వారా నిషేధించాలని, సాంఘిక సంస్కరణలపై, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహించిన ఒక సదస్సు నిపారుచేసింది.

అంతర్జాతీయ వివాహాలను ప్రోత్సహించే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వడానికి రాజ్యాంగాన్ని సవరించాలని ఈ సదస్సు సూచించింది.

నిన్న ఇక్కడ జరిగిన ఈ సదస్సు చేసిన నిపారుచేసిన సంఘటన శాఖ మంత్రి శ్రీ మీనాక్షి సెంగర్ కృతజ్ఞతలు పత్రికలకు విడుదలచేశారు.

అంతర్జాతీయ వివాహాలు చేసుకున్న వ్యక్తులకు సగటు జీవనమట్టం, ఉద్యోగాలు, ప్రమోషన్ల విషయంలోను ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవహారాలు ఘాడులు, అయితే స్థానాలు తేలాలుంటాయని ఈ సదస్సు సూచించింది.

ప్రత్యేక కాలనీల పట్ల నిషేధం

హరిజనులను, తదితర బలహీన వర్గాలవారికి ప్రత్యేక కాలనీలు నిర్మించడాన్ని సదస్సు వ్యతిరేకించింది. అన్ని కులాల వారు కలసికట్టుగా నివసించే కాలనీలను నిర్మించాలని నిపారుచేసింది.

వర్గాంతర వివాహాలకు ప్రత్యేక విభాగం

వర్గాంతర వివాహాల విషయాలను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటుచేయాలని. జంటకు సమానమైన ఆర్థికసౌకర్యాలను కల్పించేందుకు రాష్ట్ర ఒక పథకాన్ని ఏర్పాటుచేయాలని ఈ సదస్సు నిపారుచేసింది.

వ్యభిచార నిరోధం

వ్యభిచారాన్ని నిషేధించడానికి చట్టాలను సవరించాలని ఈ సదస్సు నిపారుచేసింది.

తెలుగు, ఇంగ్లీషులలో
ల్యాండ్ సీలింగు చట్టము
(రూల్సు, నోటిఫికేషనులు, వ్యాఖ్యలతోసహా)
పంచాయత్ పబ్లికేషన్సు (రిజిస్టర్డు ఆఫీసు)
హైకోర్టు ఎదురుగా - హైదరాబాదు. 2

శ్రీలక్ష్మీ పాడక్షన్స్
పాపం పసివాడు
నిర్మాత అక్కినేని నాగేశ్వరరావు
దర్శకత్వం విరామచంద్రరావు, పూర్ణచంద్రరావు, ఎడిటింగు రాజు
సెప్టెంబరు 29 వస్తున్నాడు!
"తెల్లని తండ్రుల నారాల బిడ్డ - ఎడారిలో ఒంటరి ప్రాణి - ఇట్టు ఆవేదన, అటు ఆవేదన బావు బ్రతుకులమధ్య పసివాడి పోరాటం"
పబ్లిసిటీ: రాంబాబు

1972 సెప్టెంబర్ 26 మంగళవారం
శ్రీ పరీధావినామ సంవత్సర భాద్రపద బహుళ పంచమి
పంచమి: రా॥ 9-01 భరణి: సా॥ 6-36
శేష వర్జ్యం: ఉ॥ 7-04 తె॥ 5-32

• • • •

1972 సెప్టెంబర్ 27 బుధవారం
శ్రీ పరీధావినామ సంవత్సర భాద్రపద బహుళ పంచమి
పంచమి: సా॥ 6-10 కృత్తిక: సా॥ 4-29
శేష వర్జ్యం: ఉ॥ 7-00

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

దెబ్బపై దెబ్బ

ఒరిస్సాతోపాటు మన శ్రీకాకుళం జిల్లాకు కూడా దెబ్బపై దెబ్బ తగిలింది. కొన్ని వారాల లోపలనే వచ్చిన రెండవ తుపానులో మొదటిదానిలోకంటె శ్రీకాకుళం ప్రాంతం మరింత నష్టపడినట్టు భయపడవలసి వస్తున్నది.

జిల్లా కలెక్టరు శ్రీ పురుషోత్తమ నాయుడు, తూర్పు నౌకాదళాధిపతి వైస్-అడ్మిరల్ ఎన్. కృష్ణన్ దెబ్బతిన్న ప్రాంతాలను విమానంనుంచి సర్వేచేసిన తరువాత కొన్ని గ్రామాలకు తక్కిన ప్రపంచంతో సంబంధం పూర్తిగా తెగిపోయినట్టు చెబుతున్నారు. ఈ గ్రామాలవారికి విమానాల ద్వారా ఆహారాన్ని అందించవలసిన అగత్యం కలదని కూడా చెబుతున్నారు.

వంశధార పొంగి పరవళ్లు తొక్కుతున్నదట. ఎంతో ఆలస్యంగా ఈ మధ్యనే ఊడ్చిన పరిచేలు పూర్తిగా మునిగిపోయినవట. ప్రాణనష్టం ఏపాటి జరిగింతో సరిగా తెలియదుగాని, ఆస్తి నష్టం విశేషమని తేలిపోయింది.

ఈ ప్రాంతాలవారి సముద్ధరణకు అవసరమైన సత్వర చర్యలను చేస్తున్నారు. ఇవి సకాలంలో, సమర్థంగా కొనసాగగలవనే ఆశిస్తున్నాము.

నిన్న, మొన్నటి వరకు అనావృష్టివల్ల ఎన్నో కష్టనష్టాలకు లోనైన శ్రీకాకుళం జిల్లాకు (ఒరిస్సాతోపాటుగా) వరసగా రెండు సార్లు తుపాను దెబ్బ తగలడం విపరీతాలలో విపరీతం. పది, పదిహేనేళ్ళుగా మన రాష్ట్రంలోనే కాక, మన దేశంలోనే కాక, ప్రపంచం మొత్తంమీదనే వాతావరణ పరిస్థితులలో వైపరీత్యాలు అధికమౌతున్నాయి, తీవ్రమౌతున్నాయి. అణ్వస్త్రాల పరీక్షల కారణంగా వాతావరణం అంతకంతకు అధికంగా కలుషితం కావడమే ఇందుకు కారణం కావచ్చునేమో! ఏమైనా తన వాతావరణ పరిస్థితులను గురించి మానవుడు ఇతోధిక శ్రద్ధవహించకపోతే, భూమండలంపై మానవుని జీవితం అసాధ్యం కాగల పరిస్థితి అతి త్వరలోనే రావచ్చు.

అయితే, ప్రస్తుతం మనం ఆలోచించవలసింది ఈ ప్రపంచ సమస్యను గురించి కాదు. చెట్టు, పుట్టలను ఆశ్రయించి, ఏదో ఒక విధంగా ప్రాణాలను నిలుపుకొంటున్న మన శ్రీకాకుళం జిల్లా తుపాను బాధితులను గురించి. పడవలద్వారా, విమానాలద్వారా వీరికి ఆహారాన్ని అందించాలి. అవసరమైతే సురక్షిత స్థానాలకు వారిని తరలించాలి. ఇంతకుముందు కూడా చెప్పినట్టు, ఈ కార్యక్రమం ఎంతమాత్రం విలంబన లేకుండా తగిన మేరకు జరగగలదనే మేము ఆశిస్తున్నాము.

ఏటో ఒక కారణాన ఈనాడు మన రాష్ట్రంలోని ప్రతి జిల్లా తరతమ భేదాలతో కష్టాలలో, కడగండ్లలో మునిగి తేలుతున్నది. కేంద్రం పుణ్యమా అని ప్రస్తుతపు విషమ పరిస్థితులను ఎదుర్కొనడానికి ఆర్థిక సహాయం లభించింది. ఆ సహాయాన్ని నిజంగా బాధపడుతున్నవారికి ఎంత త్వరలో, ఎంత హెచ్చుగా, ఎంత సవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందించగలదో చేసి చూడాలి. ఈ కృషిలో సాఫల్యంపైనే దానిప్రతిష్ఠ-ప్రతిష్ఠ, మాత్రమే కాదు, భవిష్యత్తు కూడా-ఆధారపడి వుంటుంది.

తక్కిన కార్యక్రమాలన్నింటిని వెనుకకు నెట్టి, దుర్భిక్ష పీడితులకు సహాయాన్ని అందించడంపై ముఖ్యమంత్రి, ఆయన తోటి మంత్రులు తమ దృష్టిని రానున్న పది, పన్నెండువారాలలో పూర్తిగా కేంద్రీకరించాలి; ప్రభుత్వ యంత్రాంగాన్ని ఇందుకే వారు పూర్తిగా వినియోగించాలి. తీవ్రార్తి నివారణ కృషి మందకొడిగా సాగుతున్నట్టు ఇప్పుడు వస్తున్న కొన్ని ఫిర్యాదులకు ఏంత మాత్రం అవకాశం లేకుండా చేయాలి.

ఒరిస్సాలో పెక్కు గ్రామాలు జలమయం

నదులకు విపరీతంగా వరదలు

భువనేశ్వర్, సెప్టెంబర్ 25— ఒరిస్సాలోని కోరాపుట్, గంజాం జిల్లాలలో రెండు పట్టణాలు పెక్కు గ్రామాలు వరద నీటిలో మునిగి వున్నట్టు తెలుస్తున్నది.

శుక్రవారంనాటి తుపానుతో విపరీతంగా నదులన్నీ పొంగిపొరలడంతో పెక్కు గ్రామాలు జలమయమైనవని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

అయితే వరదలలో ఇంతవరకు ఒక్కడు మాత్రమే మరణించినట్టు తెలుస్తున్నది.

గుణుపూర్ పట్టణంలోను, పెక్కు గ్రామాలలోను ప్రజలు మెరక ప్రాంతాలకు చేరారు. ఈ పట్టణంలోని సబ్ డివిజనులో లఫీసర్ కార్యాలయం, బ్లాక్ డెవలప్ మెంటు కార్యాలయం మరి పెక్కు భవనాలు నీట మునిగినవి.

పట్టణంలో వరదలు తగ్గుముఖం పట్టినట్టు ఒరిస్సా రెవిన్యూ మంత్రి శ్రీ బ్రజ్ మోహన్ మహంతి చెప్పారు.

గోదావరీ, బహుదా వరదలవల్ల బర్హంపురం సబ్ డివిజనులో 13 గ్రామాలు జలమయమైనవి.

నిన్న సాయంత్రం వరకు ఈ గ్రామాలతో సంబంధాలు సాధ్యం కాలేదు.

వరద బాధిత ప్రాంతాలలో సహాయక చర్యలు గైకొంటున్నారు.

పోలీసు చర్యపట్ల నిరసనగా బెంగాల్ పట్టణంలో బంద్

కలకత్తా, సెప్టెంబర్ 25— విన్నపోలీసు లాకప్‌లో ఒక టీచరును కొట్టి చంపారని చెప్పబడే సంఘటనపట్ల నిరసనగా నేడు నాడియాజిల్లాలోని శాంతిపూరులో 24 గంటల పాటు బంద్ జరిపారు.

స్థానిక కాంగ్రెసు శాఖ ఆధ్వర్యాన ఈ బంద్ జరిగింది. అన్ని దుకాణాలను, మార్కెట్లను మూసివేశారు, బండ్లు రాకపోకలు నిలిచిపోయినట్టు కూడా పోలీసులు తెలియజేశారు.

పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరును, ఆయన క్రింది ఉద్యోగులు కొందరిని వెంటనే అరెస్టు చేయాలని స్థానిక కాంగ్రెసు నాయకులు కోరారు.

అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికల ప్రచారంలో

నిక్సన్ ప్రత్యర్థి వర్గానిదే పైచెయ్యి కాగలదా?

(నిన్నటి సంచిక తరువాయి)

ఇక అంతర్జాతీయ రంగంలో నిక్సన్ చేసిన వాగ్దానం—వియత్నాం యుద్ధాన్ని తాను అంతం చేయగలననీ! వియత్నాం యుద్ధవిరమణలను ప్రతి అమెరికన్-యువకుడైనా, వృద్ధుడైనా—ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అనుభవిస్తున్నందువల్ల ఈ విషాదాంతానికి స్వస్తి చెప్పాలన్న భావం అమెరికన్ లందరికి కలిగింది. కెనెడీ హయాంలో వియత్నాం యుద్ధం ప్రారంభమై, జాన్సన్ పాలనలో అది విస్తృతమైనందువల్ల, వారిద్దరు డెమొక్రాటిక్ పార్టీ నాయకులైనందువల్ల వారికి ప్రత్యామ్నాయంగా ఒక రిపబ్లికన్ అభ్యర్థిని వైట్ హౌస్‌లో ప్రతిష్ఠించడం అమెరికన్లకు అనివార్యమైనది. నిక్సన్ వియత్నాం యుద్ధాన్ని తుదముట్టించగలడన్న ఆశతోనే అమెరికన్లు ఆయనకు 1968 నాటి అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికలో ఓటులేసి గెలిపించారు.

కాని, నాలుగు సంవత్సరాలపాటు అధికారంలో వున్నా, నిక్సన్ వియత్నాం యుద్ధానికి స్వస్తిచెప్పలేకపోయాడు. అయితే, వియత్నాం నుంచి ఆయన కొంత సైన్యాన్ని వెనక్కి రప్పించినమాట నిజమే. మిగిలినవారిని కూడా తీసుకురావడానికి ఆలోచిస్తున్న మాట నిజమే. అయితే, సైన్యాన్ని వెనక్కి పిలిపించినంత మాత్రాన వియత్నాం యుద్ధానికి స్వస్తి చెప్పినట్టుకాదు. లోగడ కంటె అమెరికన్ నౌకా, వైమానిక దళాలు వియత్నాం రేవులపై ఇప్పుడు హెచ్చుగా బాంబులు వేస్తున్నాయి. కాబట్టి, దీన్ని బట్టి చూస్తే, నిక్సన్ అధికారంలో వుండే ఈ కొద్ది కాలంలో వియత్నామ్ యుద్ధం అంతంకావడానికి అవకాశంలేనివి స్పష్టమౌతున్నది.

పైగా, ఉత్తర వియత్నాం నాయకులను కలుసుకొనడానికి శ్రీ నిక్సన్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. చైనా సందర్శనకు ప్రయత్నించినట్టుగా వియత్నాం సందర్శనకు ఆయన ఎలాంటి చొరవచూపలేదు. కాగా, తమ జీవిత కాలంలోనే వియత్నాం యుద్ధం ముగింపును చూడాలని ఉవ్విళ్ళూరుతున్న అమెరికన్లు వైట్ హౌస్‌లో కొత్త వ్యక్తిని తిరిగి ప్రతిష్ఠించడానికి ఈసారి ప్రయత్నించవచ్చు.

చైనా, రష్యా

చైనా, రష్యాలవంటి కమ్యూనిస్టు అగ్ర రాజ్యాలను సందర్శించడం ద్వారా నిక్సన్ ఆ రెండు దేశాలతోను సంబంధాలను మామూలు స్థితికి తీసుకువచ్చాడని చాలామంది భావిస్తున్నారు. కాని, ఇది నిజంగా ఒక విజయమేనా? అన్నది ప్రశ్న. కృశ్చెవ్ అమెరికాను సందర్శించినప్పటినుంచే ఈ రెండు దేశాల సంబంధాలు మెరుగుపడినవని అంతర్జాతీయ రాజకీయాలను అధ్యయనం చేస్తున్నవారికి తెలుసు.

అంతేకాక, నిక్సన్ వైస్-ప్రెసిడెంట్‌గా వున్నప్పుడే రష్యా వెళ్ళివచ్చారు. కాబట్టి, ఇప్పుడు ఆయన రష్యా సందర్శనలో ప్రత్యేకత ఏమీలేదు. పోతే, రష్యాకు అమెరికన్ గోధుమలను విక్రయించగలగడం, రష్యన్ యూదులు ఇజ్రాయెల్ వచ్చేటట్లు ఒప్పించడంవల్ల కొందరు అమెరికన్ రైతులు, యూదుల ఓట్లు నిక్సన్‌కు లభించవచ్చు. అయితే, ఈరెండు తులసంఖ్య స్వల్పం. అలాగే యూదులకు నిక్సన్‌వల్ల ఎంత అభిమానమో, డెమొక్రాట్లవల్లకూడా అంతే అభిమానం. కాగా, నిక్సన్ రష్యన్ పర్యటన ప్రభావం చాలా కొద్దిమంది అమెరికన్‌లపై మాత్రమే పడుతుంది.

పోతే, ఆయన చైనా పర్యటన చాలా ఆశ్చర్యకరమైనదిగా, ప్రభావ ప్రేరకమైనదిగా కానవచ్చినా దానివిపరీతాలు నిక్సన్‌కే తిప్పికొడతాయి, మొదటిది. తనను చైనా ఆహ్వానించవలసిందిగా సత్వరుడా

డాక్టర్
పి. సిన్హా

వికి ఒక అమెరికన్ ప్రెసిడెంట్ తన ప్రతినిధిని చైనీస్ నాయకులవద్దకు రహస్యంగా పంపడం ఆయన ప్రతిష్ఠకే భంగకరం. రెండవది నిక్సన్ చైనా పర్యటనవల్ల వియత్నామ్ యుద్ధం ముగియడంకాని, కనీసం ఆ విషయంలో ఉద్రిక్తత తగ్గడం కాని జరగలేదు. అంతర్జాతీయ రంగంలో నిక్సన్ పాత్రను చూస్తే స్వదేశంలో ఎదుర్కొన్న వైఫల్యాలను కప్పిపుచ్చుకొనడానికే ఆయన ఈ అంతర్జాతీయ పర్యటనలను చలపెట్టాడని స్పష్టమౌతుంది.

నిక్సన్, మెక్‌గవర్న్

ఇక నిక్సన్, ఆయన ప్రత్యర్థి మెక్‌గవర్న్‌ల వ్యక్తిత్వాలను పరిశీలించుదాం.

వ్యక్తిత్వం విషయంలో మెక్‌గవర్న్‌ను కెనెడీతో పోల్చవచ్చు. కాగా, నిక్సన్ 1960 లో ఏ స్థితిలో వున్నాడో ఇప్పుడు కూడా అదే స్థితిలో వున్నాడు. కెనెడీ వలెనే మెక్‌గవర్న్ కూడా అందగాడు. ఆకర్షణీయమైన మూర్తి, మృదు స్వభావుడు, మధురసంభాషణా చతురుడు. అమెరికా అధ్యక్ష పదవి అభ్యర్థికి ఇలాంటి లక్షణాలు వుంటే, అతడికి స్త్రీలవోట్లు, యువకుల వోట్లు బాగా పడతాయి. ఇదే లక్షణాలతో కెనెడీ గెలవగలిగినప్పుడు, మెక్ గవర్న్ కూడా గెలవవచ్చు.

పోతే, ప్రాథమిక ఎన్నికలలో మెక్‌గవర్న్ గెలుపొందడం మొత్తం డెమొక్రాటిక్ పార్టీ ఆయనను తన అభ్యర్థిగా ఎంచుకోవడం. అధ్యక్ష పదవికి పార్టీ అభ్యర్థి ఎన్నికలలో ఆయన మొదటి బ్యాలెట్‌లోనే దెగడం—ఇవన్నీ ఆయన అమెరికన్ ఓటర్ల దృష్టిలో ఒక "హీరో"ను చేశాయి. సెనెట్‌లో సత్యంకుగా జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై ఆయన వహించిన పాత్ర ప్రశంసలను పాత్రమైనది. ఆయన చెప్పినట్టు చేస్తాడు; చేసిందే చెబుతాడన్న నమ్మకం అమెరికా ప్రజలకు కలిగింది. అభ్యర్థిపట్ల విశ్వాసం ఓట్లను సంపాదించడంలో గణనీయమైన పాత్రను నిర్వహిస్తుందని భావించినప్పుడు, ఇంతకుముందే చెప్పినట్టు ఆ విశ్వాసాన్ని నిక్సన్ కోల్పోయాడు.

కెనెడీ వలెనే మెక్‌గవర్న్ లిబరల్. అమెరికన్ ఓటర్లలో అధిక సంఖ్యాకులు ఇప్పుడు లిబరల్ విధానాలు కావాలని కోరుతున్నందువల్ల, ఈ విషయంలో కూడా నిక్సన్‌పై మెక్‌గవర్న్‌దే పైచెయ్యి కావచ్చు.

పోతే, తాను అధికారంలోకి వచ్చిన మూడు నెలలోగా వియత్నామ్ యుద్ధానికి స్వస్తి చెప్పగలనని మెక్ గవర్న్ చేసిన వాగ్దానం వల్ల ఆయనకు మరికొన్నివోట్లు లభించవచ్చు. ఈ విషయంలో నిక్సన్ తన వాగ్దానాన్ని నిలుపుకొనడంలో విఫలుడైనందువల్ల మెక్ గవర్న్‌కు ఒక అవకాశం ఇచ్చి చూద్దామని ఓటర్లు భావించవచ్చు.

నిక్సన్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయినందువల్ల, ఆయనకు కావలసినంత ఎన్నికల నిధి లభించగలదన్న మాట నిజమే. డెమొక్రాటిక్ పార్టీకి యథాప్రకారంగా పెద్దగా ఎన్నికల నిధులు వుండవు. అమెరికా ఎన్నికలలో ఒక్క ధనమే నిర్ణయాత్మకమైన పాత్రను నిర్వహించదు. అసంఖ్యాక ప్రజల తోడ్పాటు ఎన్నికలలో చాలా ముఖ్యం.

కెనెడీ బావమరది తోడ్పాటు

సార్జెంట్ షిరివర్ ఉపాధ్యక్ష పదవికి డెమొక్రాట్ అభ్యర్థి కావడం మెక్‌గవర్న్ అదృష్టం. అమెరికన్ శాంతిసేన అధినేతగా గతంలో షిరివర్ చేసిన సేవలవల్లను, ఆయన కెనెడీ బావమరది కావడంవల్లను, తన లిబరల్, అభ్యుదయ భావాలవల్లను షిరివర్ హెచ్చు ఓట్లను సంపాదించగలడు. ఇందుకు మరొక కారణం ఇప్పటికీ అమెరికాలో కెనెడీ పేరుకు చాలా ప్రభావం వుంది. కెనెడీ సోదరుడైన ఎడ్వర్డు కెనెడీ కూడా మెక్‌గవర్న్ అభ్యర్థిత్వాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నందువల్ల కూడా ఈ ఎన్నికలలో మెక్‌గవర్న్‌కు "కెనెడీ ఫ్లేవర్" వున్నట్టుగా లభించగలదు.

ఈ కారణాలవల్ల 1968 లో హంఫ్రీపై గెలిచినంత సులభంగా ఈ సారి నిక్సన్ గెలవగలడని చెప్పలేము. 1960 లో ఆయన కెనెడీ చేతిలో ఓడిపోలేనప్పటి టీమువంటిదే ఇప్పుడు కూడా ఏర్పడుతున్నది.

అరబ్ దేశాలలోని అమెరికా సంస్థలు

ఈజిప్టు కార్మికుల సభ నిర్ణయం

కయిరో, సెప్టెంబర్ 25— అరబ్ రాజ్యాలలోని అమెరికా వాణిజ్య సంస్థలలో పనిచేసే అరబ్ కార్మికుల పాత్ర గురించి రెండు వారాలలో నిర్ణయించాలని ఈజిప్టు కార్మికుల మహాసభలో నిర్ణయించారు.

అరబ్ నోషరిస్టు యూనియన్ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో అరబ్ ప్రాంతంలోని అమెరికా సంస్థల వివరాలను పేర్కొనాలని ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతుకు ప్రతీకారంగా వారి కార్యకలాపాలను అరికట్టడానికి గల మార్గాల గురించి పరిశీలించాలని నిర్ణయించారు.

జనవాక్యం

ఎస్టిమేషన్‌తోనే నిలిచిపోయిన అసువత్రి

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకా మెళియాపుట్టి గ్రామం సుమారు 20కి పైగా గ్రామాలకు కూడలి. దాని సమీపంలో గిరిజన గ్రామాలు అనేకం వున్నాయి. వాటిలో నివసిస్తున్నవి నూటికి 90 మంది పేదలే.

పైగా ఇక్కడి ప్రజలు నిరంతరం అనారోగ్యంచేత అనేక బాధల ననుభవిస్తుంటారు. పరిమిత వైద్యం కోసం అనేక మైళ్ళ దూరాననగల పట్టణాలకు వీరు వెళ్ళలేరు.

జిల్లా కలెక్టరు దృష్టికి మెళియాపుట్టి గ్రామంలో అనువత్రి అవసరాన్ని ప్రజలు తేగా, ఎనిమిది పడకలతో రు. 1,70,840 ల ఖర్చుతో అనువత్రిని నిర్మించడానికి ఎస్టిమేషన్ చేయించి (ఆర్ సి. నెంబరు 13628/70/ఇ 6. 17-11-70. 8-12-70) జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ద్వారా ఆర్‌సి. నెంబరు 17441/ఇ 2/70-9-12-70) ఆ పైలును ప్రభుత్వంవారికి పంపడం జరిగింది.

ఇంతవరకు దాని విషయం ఏమైనదో తెలియదు. అప్పటికి ఆ పైలు మునిసిపల్ శాఖ పరిశీలనలో కలదని తెలిసినది, ఇప్పుడు అక్కడే వున్నదో, ఏమైనదో తెలియదు.

ప్రభుత్వంవారు మెళియాపుట్టి గ్రామంలో అనువత్రిని నిర్మించడానికి తీసికోదగు చర్యలను వెంటనే చేపట్టి, ప్రజలకు కావలసిన ఆరోగ్య సదుపాయాలను సమకూర్చగలరని ఆశిస్తున్నాము.

అనువత్రి నిర్మాణానికి ఉచితంగా స్థలం: కావలసి వున్నపక్షంలో అందుకు తగిన ఏర్పాట్లను వెంటనే చేయగలమని కూడా హామీ ఇస్తున్నాను.

మాడుగుల రామారావు,
కార్యదర్శి, యువజనసంఘం,
మెళియాపుట్టి, శ్రీకాకుళం జిల్లా.

రాశిఫలం

26-9-1972 మంగళవారం

శ్రీ పరీధావి భాద్రపద బహుళ తిథి మంగళవారం, భరణి నక్షత్రం. సాధారణతః మంచిరోజుకాదు. అయితే, కార్యాలంవుంటే, మొండి వ్యవహారాలకు అంకురార్పణ చేయవద్దు. రైతులు ఏవిధమైన పనులు తలపెట్టరాదు.

మేషం: వ్యక్తిగత పనులు నిరాటంకంగా, లోపరహితంగా సాధించుకొంటారు. బ్రాతులు మొదలైనవారితో వివాదాలు తలపెట్తుతవి. కుటుంబంలో సుఖంగా వుంటుంది. వృత్తి లాభదాయకం.

వృషభం: ప్రయాణాలలో బాగా జాగ్రత్తగా ఉండాలి. పనులు అవుతవి కాని, శ్రమ, డబ్బు ఖర్చు ఎక్కువ. అకస్మాత్తుగా అనారోగ్యం చేస్తుంది. పాటివారిలో గౌరవం వస్తుంది. విద్యలో విజయం వస్తుంది.

మిథునం: మీరు ఉపకారం చేస్తారు. ప్రచారం రాదు. ఆందోళన వద్దు. వృత్తిలో శ్రమ తక్కువగా ఉంటుంది. లాభం బాగా సంపాదిస్తారు. కొత్త కచేరీలలో పనులు సౌమ్యంగా పరిష్కారమవుతవి.

కర్కాటకం: విరోధాలు నష్టపోటు అవుతవి. పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తారు. వ్యాపారాలలో ప్రయత్నాలకంటె మించిన లాభం వస్తుంది. కుటుంబంలో పుణ్యకార్యాలు జరుగుతవి, వ్యవహారానుకూలత.

సింహం: మాటలలో తొందరపాటు పనికిరాదు. సహాయం పొందేవారు శ్రమపెట్టుతారు. సంతృప్తికరమయిన ధనం, ఆస్తి, నగలు, వాహనాలు మొదలైనవి సంపాదించుకొంటారు. కుటుంబంలో ప్రశాంతత తగ్గుతుంది.

కన్య: రావలసిన లాభ పలితం. చేయి జారిపోతూ వుంటే. దానిని దక్కించుకోడానికి శ్రమ పడతారు. ఆహారంలో జాగ్రత్తగా వుండకపోతే, పెద్ద చిక్కులు వస్తవి. వృత్తిలో బాధ తక్కువ.

తుల: వ్యాపారాలలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో అసంతృప్తికరమయిన మార్పులు వస్తవి. అధికారులు వ్యవహారాలలో చేయవలసినంత సహాయంచేయరు. పిల్లలను గురించి ఆందోళన ఏర్పడుతుంది.

వృశ్చికం: పనిలో సమావేశాలలో పోటీదారులు తక్కువగా ఉంటారు. విజయం కోసం గట్టి ప్రయత్నం చేస్తారు. గెలుస్తారు. ధనలాభం సంతృప్తినివ్వదు. దేహారోగ్యం తక్కువ. తిండికి బాధ.

ధనుస్సు: బుద్ధి అవ్యక్తమయిన ఆలోచనలు చేస్తుంది. ఆ విషయం ఆలస్యంగా తెలుసుకొంటారు. కుటుంబంలోని అత్మీయులవల్ల బంధుమిత్రులలో మంచి పేరు సంపాదిస్తారు. వృత్తిలో లాభకరంగా వుంటుంది.

మకరం: మనుష్య సహాయం బాగుంటుంది. పని పెట్టిన వ్యవహారాలలో, వేర్పుతో గెలుస్తారు. ఎదుటివారి లోని మంచితనాన్ని ప్రశంసించండి. మీ వృత్తిలో ఊరోజు డబ్బు, గౌరవం శ్రమలేకుండా వస్తవి.

కుంభం: ఎదుటివారి ధోరణిని తెలుసుకొని, తగినట్టు మెలగగలుగుతారు. వ్యాపారాలలో శ్రమ ఎక్కువ. ఎంత ప్రోత్సాహకరంగా వుంటున్నా అడ్డుతగిలేవారుండడంవల్ల ధైర్యంతో ముందుకు పోలేరు. చికాకైన రోజు.

మీనం: చేసిన ఆలోచన, శ్రమలేకుండా, పలిస్తుంది. సంపంలో ఒకదరిన వివాదాలు. వ్యవహారాలు తలపెట్తుతూ వుంటే. ఒక దరిన కీర్తి ప్రతిష్ఠలు వస్తవి. కుటుంబంలో అప్తుల తాకిడి ఎక్కువ.

—"మిహిరశ్రీ"

మెట్ట, మాగాణి పంటల పద్ధతిలో మార్పు అవశ్యకత

ఢిల్లీగోష్ఠిలో కేంద్రమంత్రి ఫక్రుద్దీన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— దేశంలోని మెట్ట, మాగాణి భూములలో పంటల పద్ధతి గురించి తీవ్రమైన పునరాలోచన అవసరమని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ నేడు సూచించారు.

తక్కువ ఆదాయాన్ని, తక్కువ ఫలసాయాన్ని ఇచ్చే పంటలను వదలివేసి ఎక్కువ విలువ దిగుబడినిచ్చే సేద్యపు పద్ధతులను ఉపయోగించాలని అన్నారు.

మెట్టపంటల సమగ్ర పరిశోధనలపై నాలుగు రోజులపాటు జరిగే జాతీయ గోష్ఠి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అలా సూచించారు.

మెట్ట భూములలో వ్యవసాయాభివృద్ధికి పథకాన్ని రూపొందించవలసిందని కోరారు.

ఈ గోష్ఠికి శాస్త్రజ్ఞులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ప్రజాశాకా నిపుణులు, పరిపాలనా దక్షులు, రైతులు హాజరవుతారు.

ఆహారధాన్యాలు, తృణధాన్యాలు విస్తారంగా పండుతున్నాయి కనుక మెట్ట సేద్యం చేయాలికి చాలా అవసరమని, నూనె విత్తనాలు, ప్రత్తి కున్నగునవి కూడా మెట్ట పంటలే కనుక ఆ అవసరం మరింత ఇనుమడిస్తున్నదని శ్రీ అహమ్మద్ సూచించారు.

వాతావరణ పరిస్థితుల ప్రాతిపదికపై పంట తరువాత పంట మార్చే పద్ధతిని అత్యవసరంగా రూపొందించవలసిన అగత్యం కలదని ఆయన అన్నారు.

"వాతావరణం ఎప్పుడూ బాగుంటుందని అనుకోరాదు. మన అంచనాలు తలక్రిందులైన తదువాత ఆందోళన పడికూడా ప్రయోజనం లేదు" అని ఆయన వివరించారు.

పంటల పద్ధతిని మెరుగుపరచినంత మాత్రంలో సరిపోదని, దుర్భిక్షానికి తట్టుకోదగిన, త్వరగా పంట చేతికి అందివచ్చే విత్తనాలను నిల్వచేసుకొనడానికి చర్యలు గైకొనాలని కూడా కేంద్ర మంత్రి కోరారు.

1970 జూన్‌లో నెలకొల్పబడిన మెట్ట భూముల పరిశోధన సంస్థకు సామాజిక ఆర్థిక అవసరాల రీత్యా అవారమైన పలుపు వుండడమేగాక, పరిశోధన కార్యక్రమాలను అభివృద్ధితో సంధించడంలో అద్భుతమైన కృషిచేసిందని అన్నారు.

చత్తు ప్రణాళికాంతానికి ప్రస్తుతం అమలులో వున్న 24 పథకాలు 3200 హెక్టార్లకు వర్తిస్తాయని పేర్కొన్నాడు.

ఈ గోష్ఠికి మొత్తం 275 మంది హాజరైనారు.

కేంద్ర వ్యవసాయ శాఖ, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి సంయుక్తంగా గోష్ఠిని ఏర్పాటుచేసినాయి.

ప్రధాని ఇందిరను ముగ్ధురాలిని చేసిన మూగభాష

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం ఇక్కడ తాను చేసిన ప్రసంగంలోని ప్రతిమాటను ఒక భావ్యకాడు గురుల ద్వారా మూగ, చెవిటివారికి మౌనంగా చక్కగా తెలియజెప్పడాన్ని తెలుసుకొని అత్యంత ముగ్ధురైనారు.

పదిహేనవ అంతర్జాతీయ బధిరదినోత్సవం సందర్భంలో ఇక్కడి బాలభవన్‌లో జరిగిన సమావేశంలో శ్రీమతి గాంధి మాట్లాడారు. ఈ సమావేశానికి దాదాపు అయిదు వందలమంది చెవిటి, మూగ ప్రజలు హాజరైనారు.

శ్రీమతి గాంధి చెప్పిన ప్రతిమాటను బధిరుడైన ఒక మూగ ఉపాధ్యాయుడు చేతితో, నోటితో సైగలు చేయడం ద్వారా తర్జుమాచేసి చెప్పగా, పిల్లలు అత్యంత శ్రద్ధతో తిలకిస్తూ విన్నారు.

సమితిలో బంగ్లాదేశ్ ప్రవేశానికి పెక్కు అరబ్ దేశాల సుముఖత

నీరూట్, సెప్టెంబర్ 25— ఐక్యరాజ్యసమితిలో బంగ్లాదేశ్ సభ్యత్వం సమస్య జనరల్ అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు ఏవిధంగా ఓటు చేయాలన్న ప్రతిపాదన గురించి చర్చించే నిమిత్తం న్యూయార్క్‌లో సమావేశమైన అరబ్ విదేశాంగ మంత్రులలో అధికసంఖ్యాకులు పాకాకు అనుకూలంగా వున్నట్టు ఇక్కడికి అందిన సమాచారం తెల్పుతున్నది.

అరబ్‌లీగ్ సభ్యదేశాలలో అధికభాగం బంగ్లాదేశ్‌ను గుర్తించి, ప్రపంచ సంస్థలో సూతనరాజ్యం సభ్యత్వం పొందడానికి తోడ్పడాలన్న సూచనకు అనుకూలంగా వున్నట్టు ఇక్కడి లెబనీస్ విదేశాంగ శాఖ వర్గాలు విశ్వసిస్తున్నాయి.

కయిరోలో క్రిందటి వారంలో అరబ్ లీగ్ విదేశాంగమంత్రుల సమావేశం జరిగినప్పుడు పాకిస్థాన్ సానుభూతిగల కొన్ని దేశాలు ఐక్యరాజ్య సమితిలో బంగ్లాదేశ్ సభ్యత్వాన్ని పొందిన పక్షంలో సూతన రాజ్యాన్ని తాము గుర్తించడం మరింత సులభం కాగలదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

ఇజ్రాయెల్, ఇరాక్‌లతోసహా ఎక్కువ ఆసియా దేశాలు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో 19 ఓట్లు వున్నాయి. ఇరాక్, దక్షిణ ఎమన్‌లు బంగ్లాదేశ్‌ను రాజకీయ, దౌత్య కారణాలదృష్ట్యా ఇదివరకే గుర్తించాయి. ఇజ్రాయెల్ ఐక్యరాజ్యసమితిలో బంగ్లాదేశ్ ప్రవేశాన్ని బలపరచవచ్చు. బంగ్లాదేశ్ అవతరణ జరిగిన వెంటనే దాన్ని గుర్తించడానికి ఇజ్రాయెల్ సంసిద్ధత ప్రకటించగా, దాన్ని ఢాకా తిరస్కరించింది.

బంగ్లాదేశ్ ప్రవేశానికి వ్యతిరేకంగా పీకింగ్ వీటో ప్రయోగించడం, ఇస్లామాబాద్‌కు అనుకూలంగా అది ప్రస్తుతం ప్రచారాన్ని సాగించడం కొన్ని అరబ్ ప్రతినిధి వర్గాలపై ప్రభావాన్ని కలుగజేయగలవని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. అనాదిగా కమ్యూనిస్టు వ్యతిరేక రాజ్యాలుగా ప్రసిద్ధిపొందిన సౌదీ అరేబియా, లిబియా వంటి దేశాలు పాకిస్థాన్‌ను అనుకూలంగా పీకింగ్ చేస్తున్న ప్రచారం పట్టి ఎట్టి వైఖరిని అవలంబించగలవో తెలుసుకొనడం ఆసక్తిదాయకమైన విషయం కాగలదు. మధ్యఆసియాలో ఏకమ్యూనిస్టు రాజ్యాన్ని గుర్తించని దేశం సౌదీఅరేబియా ఒక్కటే.

ఇండియా ప్రభుత్వం బనిజ్ వాణిజ్య సంస్థ పశ్చిమ యూరోపియన్ మార్కెట్‌కు పెద్ద ఎత్తున నాణ్యమైన కాకిరాయిని ఎగుమతి చేయడానికగల అవకాశాల గురించి పరిశీలించే నిమిత్తం త్వరలో ఒక ప్రతినిధి వర్గాన్ని పంపడానికి నిశ్చయించినట్టు పనాజీ వార్త.

మాస్కోలో ఇండియా మంత్రి శ్రీ రాజబహదూర్

మాస్కో, సెప్టెంబర్ 25— ఇండియా నౌకా వాణిజ్యం, ప్లాంటేంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ నౌకా వాణిజ్యాన్ని గురించి చర్చలు జరిపే నిమిత్తం విన్న వార్తానుంచి ఇక్కడికి వచ్చాడు. ఆయనకు విమానాశ్రయంలో సోవియెట్ అధికారులు, భారత దౌత్యోద్యోగ

ధాన్యం సేకరణ ధర పెంపుదలకు సిఫారసు

1972-73 లో క్వింటాల్‌కు రూ. 2 వరకు హెచ్చించవచ్చునని కమిషన్ సూచన

40 లక్షల టన్నుల బియ్యం ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యంగా నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— 1972_73 పంట తరుణంలో ధాన్యసేకరణ ధరను క్వింటాల్‌కు ఒకటి, రెండు రూపాయల మధ్య, బియ్యానికి క్వింటాల్‌కు మూడు రూపాయలు పెంచాలని వ్యవసాయ వస్తువుల ధరల నిర్ణయ సంఘం సిఫారసు చేసింది.

1972_73 పంట తరుణంలో ఖరీఫ్ తృణ ధాన్యాలకు ధరల విధానంపై తన నివేదికలో, 40 లక్షల టన్నుల బియ్యం, అదు లక్షల టన్నుల ముతకధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించింది.

ఆ సంఘం సిఫారసులను సెప్టెంబరు 30 వ తేదీన న్యూఢిల్లీలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సమావేశంలో పరిశీలిస్తారు.

ప్రామాణిక రకానైన ధాన్యానికి సేకరణ ధరను, ప్రస్తుతం క్వింటాల్ 54 రూపాయలు, అంతకు తక్కువవున్న రాష్ట్రాలలో క్వింటాల్‌కు రెండు రూపాయలు పెంచాలని 55 రూపాయలు ధర వున్నచోట క్వింటాల్‌కు ఒక రూపాయి చొప్పున పెంచాలని ఆ సంఘం సిఫారసు చేసింది.

ఇప్పటికే క్వింటాల్‌కు 56 రూపాయలు అపైన ధర వున్నచోట్ల సేకరణ ధర పెంపుదలకు అనుమతింపబడుతుందని కూడా సిఫారసు చేసింది. ధాన్యం ధరలు పెంచిన అన్నివందర్భాలలో వాటి కనుగుణంగా బియ్యం సేకరణ ధరను కూడా క్వింటాల్‌కు మూడు రూపాయలు పెంచవచ్చునని తెలియజేసింది.

గత సంవత్సరం ధరలపైన కొన్న మొక్కజొన్న సేకరణ ధరను క్వింటాల్‌కు రెండు రూపాయలు పెంచవచ్చునని ఆ సంఘం సిఫారసు చేసింది.

బియ్యం, ముతక ధాన్యం విల్వ చేయడం ఎక్కువ చేయాలని సంఘం గుర్తు చేసింది. ఇంతవరకు గోధుమవిల్వమీద కేంద్రీకరిస్తున్నారు.

పేద వర్గాలు ప్రధానంగా ఉపయోగించే ముతక ధాన్యాల ఉత్పత్తిలో ఎగుడు దిగుడు లను దృష్టిలో పెట్టుకొని సమీప భవిష్యత్తులో ఆ ధాన్యం విల్వకు 20 లక్షల టన్నుల మేరకు సేకరించాలని అత్యంగా పెట్టుకొనవచ్చునని ఆ సంఘం వివరించింది.

ఖరీఫ్‌పంట తరుణంలో తృణధాన్యాల సేకరణ జయప్రదం కావడానికి సేకరణ వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని కూడా సిఫారసు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో 3.50 లక్షల టన్నులు సేకరణకు నిర్ణయం

ఆంధ్రప్రదేశ్‌లో 3,50,000 టన్నుల తృణ ధాన్యాలను సేకరించాలన్న లక్ష్యాన్ని ఆ సంఘం నిర్ణయించింది.

పంజాబులో మిగులు మొక్కజొన్న ఉత్పత్తిని ప్రయివేట్ వ్యాపారస్తులకి పోకుండా పూర్తిగా ప్రభుత్వ వాణిజ్య సంస్థల ద్వారా సేకరించాలని సూచించింది.

హైదరాబాద్ సూపర్‌బజార్ ఎదుట పికెటింగ్

జనసంఘం కార్యకర్తలచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 25— ఇక్కడి మోతీలాల్ బజార్ ఎదుట పికెటింగ్ జరుపుతున్న ముప్పయిమందికి పై గా జనసంఘం కార్యకర్తలను పోలీసులు నిన్న నిర్బంధంలోకి తీసుకొని, తరువాత వదిలివేశారు.

పెరుగుతున్న ధరలకు నిరసనగా దాదాపు 40 మంది జనసంఘం కార్యకర్తలు శ్రీ ఎస్.నారాయణ నాయకత్వంలో మోతీలాల్ గేట్ల వద్ద పికెటింగ్ జరిపారు.

జనసంఘం నిర్వహణ కార్యదర్శి శ్రీ ఆర్.ఎం.ఎల్. దేశ్‌ముఖ్, నిటి జనసంఘ్ కార్యదర్శి శ్రీ బంగారులక్ష్మణ్, సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. అంజయ్య, పికెటింగ్ జరిపినవారిలో వున్నారు. వారు నినాదాలు రాసివున్న అట్టలను, పార్టీ జండాలను కలిగివుంది, కిలో 75 పైసలకు బియ్యం అమ్మాలని, ధరలను స్థిరీకరించాలని నినాదాలు చేశారు.

ఆహారసమస్యను అక్కడచేసిన ప్రజా సమస్యలన్నిటి ఉద్దేశంతో మాట్లాడుతూ పార్టీ నాయకులు ధరలను తగ్గించే ఉద్దేశ్యంతో మోతీలాల్ బజార్లను ప్రారంభించారని, అయితే అవి అందులో మోస పరాయణం పొందాలని పేర్కొన్నారు.

నిత్యావసర వస్తువులలో పెక్కు రకాల ధరలు మోతీలాల్ బజార్లలోనే ఎక్కువగా వున్నాయని అందువల్లనే ఈ ఉద్యమమని జనసంఘ్ నేతలు చెప్పారు.

ఇండో-పాక్ సీనియర్ కమాండర్ల చర్చలు

రేపటికి వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25— జమ్మూ - కాశ్మీర్ ప్రాంతంలో వాస్తవాధీన రేఖ గురించిన తుది నిర్ణయం చేయడానికి సుప్రీమ్ కోర్టు వద్ద ఇండో-పాకిస్తాన్ సీనియర్ సైనిక కమాండర్లు ఏడవరోజు నేడు కూడా సమావేశమయ్యారు.

నాలుగు గంటల చర్చల తరువాత ఇండియా, పాకిస్తాన్ సీనియర్ కమాండర్లు గురించిన పనిపై నేడు తుది నిర్ణయం చేస్తారని భావించారు. చర్చలు వచ్చే బుధవారంనాడు కొనసాగించాలని వారు నిర్ణయించారు. రేపు చర్చలు జరగవు

గురించిన పనిలో ఆలస్యం జరగడానికి కారణాన్ని రక్షణ మంత్రిత్వశాఖ చర్చల విషయంపై విడుదలచేసిన ప్రకటనలో తెలియజేయలేదు.

చైనా-జపాన్‌ల సంబంధాలు

(1 వ పేజీ తరువాయి)

విమానాశ్రయం వద్ద వందమంది విలేకరులతోపాటు పీకింగ్‌లో వుండే జపాన్ వారు కొద్దిమంది హాజరయారు.

విమానాశ్రయం వద్ద విదేశీ దౌత్యాధికారులుగానీ పీకింగ్ పౌరులుకాని లేరు.

గెస్ట్‌హౌస్‌కు వెళ్ళే 21 కిలోమీటర్లదారి పొడవునా కొద్దిమంది భద్రతా దళాల వారు నిలిచి వున్నారు.

ఈరోజంతా వరుసగా పెక్కు రాష్ట్రాలొస్తాయి.

కొద్దిపేపు విశ్రాంతి తరువాత తనకా చౌఎన్-లైతో మొదటి దఫా చర్చలారంభిస్తారు.

పీకింగ్‌నుంచి షాంఘై వెళ్ళేలోగా ఆయన మావో నేటుంగ్‌నుకలుసుకుంటారు.

పీకింగ్‌లో జపాన్ సైనిక విధానాన్ని వ్యతిరేకించే నినాదాలను ధారీగా ప్రదర్శించారు.

"అమెరికా, జపాన్ అభివృద్ధి నిరోధక శక్తులు జపాన్ సైనిక విధానాన్ని పునరుద్ధరించడంపట్ల వ్యతిరేకించండి" అన్నే నినాదాన్ని ఎర్రరంగు బోర్డుపై తెల్ల అక్షరాలలో వ్రాశారు.

టోక్యోలో ముగురి అరెస్టు

పీకింగ్‌కు ప్రధాని తనాకా బయలు దేరకుండా నిరోధించడానికి దౌర్జన్య చర్యలకు సిద్ధపడినందుకు టోక్యోలో ముగ్గురిని అరెస్టుచేశారు.

కమ్యూనిస్టు వ్యతిరేక పలంటీర్లకు చెందిన యోషిదా అనే యువకునివద్ద రెండు కత్తులు, ఒక విరసనలేఖ వుండగా అతనిని అరెస్టుచేశారు.

రాష్ట్రపతికి అడిస్ అబాబాలో పౌరులఘనస్వాగతం

అడిస్ అబాబా, సెప్టెంబరు 24— భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇథియోపియాలో నాలుగు రోజుల అధికార పర్యటనకై నేడు ఇక్కడికి వచ్చారు.

ఆయన ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీకి అతిథిగా వుంటారు.

భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తన విమానంనుంచి ఇక్కడ విమానాశ్రయంలో గగానే ఆయనకు నీల్ మార్బల్ దుస్తులలో వున్న ఇథియోపియా చక్రవర్తి తుడా కాంతులు తెలిపారు.

అడిస్ అబాబా నగరంలోని పందలాది భారతదేశ ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ వి. వి. గిరి రాక సందర్భంగా విమానాశ్రయంలో భారత, ఇథియోపియా దేశాల జాతీయ పతాకాలను ఎగురవేశారు.

నెల్లూరుజిల్లా కోవూరులో తాళ్ళ నారాయణశెట్టి ప్రభుత్వ జూనియర్ కాలేజీకి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

శ్రీకాకుళంజిల్లా వరద బాధితులకు పది కోట్ల సహాయం కోసం విజ్ఞప్తి

తుపాను, వరదల ఫలితంగా వందకోట్లు నష్టం జరిగినట్లు శ్రీ లచ్చన్న ప్రకటన

శ్రీకాకుళం, సెప్టెంబర్ 25— శ్రీకాకుళం జిల్లా వరద బాధితుల సహాయార్థం పదికోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ శాసన మండలి సభ్యులు శ్రీ గొతు లచ్చన్న ముఖ్యమంత్రికి, ప్రధానికి టెలిగ్రామ్స్ పంపారు.

అపనిలలుగా తీవ్రమైన దుర్భిక్షంతో బాధపడుతున్న ప్రజలు, 12 రోజులలో రెండుసార్లు వంతవించిన తుపానుతో కనివిని ఎరుగని నీటిఖాళ్ళకి గురి అయ్యారని శ్రీ లచ్చన్న తమ టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు.

తుపానుతోపాటు వంశధార నదికి వచ్చిన వివరీతమైన వరద ఫలితంగా లక్షలాది ప్రజలు దిక్కులేని దీనులయారని ఆయన అన్నారు.

ఈ వరదలవల్ల, తుపాను ఫలితంగా సుమారు వందకోట్ల రూపాయలు నష్టమని ఆయన వివరించారు.

వంశధార నదికి అటు ఇటుగల 90 గ్రామాలు జలమయమైనట్లు ఆయనచెప్పారు. మొత్తం 150 చదరపు మైళ్ళ ప్రాంతం వరదనీటిలో వున్నదని ఆయన చెప్పారు.

ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలలో మహేంద్రతనయ, బహుదా నదుల వరదలవల్ల 50 గ్రామాలు జలమయమైనవని, పదివేల ఎకరాల భూమి నీట మునిగిందని శ్రీ లచ్చన్న వెల్లడించారు.

ప్రాణనష్టం వివరాలు ఇంకా సరిగా తెలియవు. అయితే నదులలో పశువులు, మృగాల కళేబరాలు కొట్టుకుని వస్తున్నాయి.

నీటి వరదులన్నీ బాగా దెబ్బతిన్నవని, పేలాది ఇళ్ళు ధ్వంసమైనాయని, లక్షలాది ప్రజలు తమ అస్తిపాస్తులు కోల్పోయి, నిరాశ్రయులయారని ఆయన పేర్కొన్నారు.

టెలిగ్రాఫ్, టెలిఫోన్ సంబంధాలు విచ్ఛిన్నమైనవి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. జిల్లా కలెక్టర్ వరద ప్రాంతాన్ని విమానంలో నుంచి పరిశీలించవలసి వచ్చింది అని ఆయన అన్నారు.

తుపాను వరద బాధితులకు సత్వర సహాయం అందించాలని, సహాయ కార్యక్రమాల నిమిత్తం అదనపు సిబ్బందినియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆహార ధాన్యాలను, మందులను, ఇతర వస్తువులను యుద్ధ ప్రాతిపదికపై వెంటనే సరఫరా చేయాలని ఆయన కోరారు.

తుపానువలితంగా వంశధారనది పొంగడంతో శ్రీకాకుళంజిల్లాలోని పాతపట్నం, నరసన్నపేట, శ్రీకాకుళం తాలూకాలలోని 80 గ్రామాలు నీట మునిగాయని స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ స్వామి నాయుడు, శ్రీ పేలా సుబ్బారావు ప్రకటించారు.

మహేంద్రతనయ, బహుదా నదులకు వరదలు రావడంతో ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలో పదివేల ఎకరాలు నీట మునిగిన వని వీరు వెల్లడించారు.

సత్వర సహాయక చర్యలు గైకొనాలని వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వరద బాధితులకు సహాయం చేయాలని వివిధ సంస్థలకు, విద్యార్థులకు వీరు విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాఘవన్‌కు అంత్యక్రియలు

ఎర్నాకుళం, తిరువేంద్రం సగరాలలో హర్తాళ్

కన్నూరు, సెప్టెంబరు 25— మార్క్సిస్టు నాయకుడు అజికోడన్ రాఘవన్ భౌతిక కాయానికి చెయ్యంబళం స్మశానవాటికలో నేటి సాయంత్రం అంత్యక్రియలు జరిగినాయి.

ఆ శ్మశాన వాటికలోనే ప్రఖ్యాత దేశభక్తుడు స్వదేశ అభిమాని రామకృష్ణ పిళ్ళైకు కూడా పెక్కు సంవత్సరాలక్రితం అంత్యక్రియలు జరిగినాయి.

చితికి శ్రీ రాఘవన్ కుమారుడు మధు (13 సంవత్సరాల వయస్సు) నిప్పు అంటించాడు.

ఎర్నాకుళంలో హర్తాళ్

కొచ్చిన్, సెప్టెంబరు 25— మార్క్సిస్టు నాయకుడు శ్రీ రాఘవన్ హత్యనిరసిస్తూ సగరాన్ని మార్క్సిస్టు పార్టీ ఇచ్చిన అదేశంపై ఎర్నాకుళంలో నేడు హర్తాళ్ జరిగింది.

తిరువేంద్రం

తిరువేంద్రం, సెప్టెంబరు 25— మార్క్సిస్టు నాయకుడు శ్రీ రాఘవన్ పట్ల సంతాప సూచకంగా సగరంలోని దుకాణాలు, విద్యాసంస్థలను నేడు మూసివేశారు.

శ్రీనగర్‌లో శ్రీ రిప్పన్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— యూరోపియన్ కామన్ మార్కెట్ బ్రిటిష్ ప్రధాన రాయబారి శ్రీ జాఫ్రి రిప్పన్ నేటి ఉదయం ఇక్కడి భారత ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో సమావేశం జరిపారు.

పారిశ్రామిక, సాంకేతిక విజ్ఞాన రంగాలలో, ముఖ్యంగా యూరోపియన్ కామన్ మార్కెట్‌లో చేరడానికి బ్రిటన్ నిర్ణయించుకొన్న దృష్ట్యా ఇండో-బ్రిటిష్ సహకారాభివృద్ధి గురించి ఉభయ నాయకులు చర్చించారు.

నిత్యావసర వస్తువుల టోకు వాణిజ్యం జాతీయకరణ

కాంగ్రెసు అధిష్ఠానవర్గం సుముఖత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు దీర్ఘకాలిక వ్యూహం క్రింద గోధుమ, బియ్యం, పంచదార టోకు వాణిజ్యం జాతీయకరణ అవసరమని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభిప్రాయపడుతున్నది.

నిత్యావసర వస్తువుల వాణిజ్యం జాతీయకరణవల్ల ఆర్థిక అభివృద్ధికి పరిణతిగా దోహదకరం కాగలదని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభిప్రాయపడుతున్నది.

ఇట్టి వ్యూహం గురించి ఎ.ఐ.సి.సి. సెక్రటేరియట్ ఇటీవల కాంగ్రెసువర్కింగ్ కమిటీసమావేశం సందర్భంలో సమర్పించిన పత్రంలో వివరించడం జరిగింది.

ఈ పత్రంలోని అంశాలతో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు సుముఖతను వ్యక్తపరిచారు. అయితే ధరల అదుపుకు తక్షణం కొన్ని చర్యలు గైకొనాలని కూడా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు.

క్రింది స్థాయిలో చిల్లర వర్తకం నిర్వహణలో సహకార సంఘాలు కూడా కీలకమైన పాత్రను నిర్వహించవచ్చు.

చిల్లర వర్తకంలో ప్రయివేట్ వాణిజ్యం కూడా వుంటుంది.

దీర్ఘకాలిక ధరల అదుపు చర్యల కింద ఆహారధాన్యాలను పెద్దమొత్తాన సేకరించడానికి కృషిజరగాలని కూడా సూచించారు.

మిగులు ప్రాంతాలనుంచి బియ్యం సేకరించాలని. 40 లక్షల టన్నులమేరకు ఇట్టి సేకరణ జరగాలని సూచించారు.

ఉగాండా గెరిల్లాలలో విభేదాలు

ఒక వర్గం ప్రభుత్వ దళాలతో కలసినట్లు సైనికప్రతినిధి వెల్లడి

కంపాలా, సెప్టెంబరు 24— వారం రోజుల క్రితం ఉగాండాపై దాడిచేసిన గెరిల్లాలలో ఒక భాగం ఇప్పుడు టీలీ, ఉగాండా దళాలతో కలసి గెరిల్లాలతో పోరాడుతున్నట్లు ఉగాండా సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉగాండా - టాంజానియా సరిహద్దులో దుక్కుకుల, కీగాతి గ్రామాల సమీపంలో రెండు రంగాలలో పోరాటం జరుగుతున్నట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

నాయకత్వం విషయంలో వివాదం రావడంవల్ల గెరిల్లాలలో చీలిక వచ్చినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

దుర్భిక్ష నివారణకు ప్రభుత్వం దీక్ష

వెంకటగిరి సభలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, సెప్టెంబరు 25— దుర్భిక్షాన్ని తొలగించడానికి మానవశక్తి ఎరిమితమైన మేరకు తన ప్రభుత్వం కాయకష్టులా కృషి చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇక్కడ జరిగిన బహిరంగసభలో అన్నారు.

నేడు ప్రజలకు చేకూర్చవలసిన మూడు ప్రధానమైన సదుపాయాలు కలవని ఆయన అన్నారు.

మంచినీరు పుష్కలంగా లభించేటట్టు చేయడం, రైతులకు విత్తనాలు సప్లయి చేయడం, జీవనోపాధి కల్పించడం ముఖ్యమని ఆయన వివరించారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన 28 కోట్ల రూపాయలలో ఈ జిల్లాకు రాష్ట్రప్రభుత్వం కోటిరూపాయలు మంజూరు చేసింది. డిసెంబరు ఆఖరులోగా ఆ మొత్తాన్ని దుర్వ్యయం చేయకుండా ఖర్చుపెట్టవలసిన అవసరంవుందని శ్రీ పి. వి. పేర్కొన్నారు.

విదేశ సహాయంతో మరిన్ని రిగ్గులను సంపాదించగలమని ఆయన అన్నారు.

బావుల క్రింద పెట్టవలసిన ఎండించవలసిందని పెట్ట ప్రాంతాల రైతులకు విజ్ఞప్తి చేశారు.

పెట్టపంటలు, తోటలకు సైతం మేలు రకపు విత్తనాలను సప్లయిచేసే ఆలోచన కలదని ఆయన పేర్కొన్నారు.

దుర్భిక్షాన్ని సాహసంతో ఎదుర్కొనాలని రైతులను కోరారు.

తొలుత ముఖ్యమంత్రి శ్రీయుతులు వెంకట సుబ్బయ్య, పి. రాఘవరెడ్డి, పి.వెంకటస్వామి, జె. నరసింగరావు, కె. గున్నేశ్వరరావు సమర్పించిన వినతిపత్రాన్ని స్వీకరించారు.

పట్టణంలోని, సమితిలోని రైతుల ఇబ్బందులను వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

అంతేగాక స్థానిక కనాలా అవసరాలను ఎరుకపరచారు. మరిన్ని చోట్ల ధరల దుకాణాలను తెరవవలసిన అవసరాలకలదని ఆయన అన్నారు.

వెంకటగిరి, రాపూరు, మాలూరు, గూడూరు, సూళ్ళూరుపేట తాలూకాల అవసరాలు తీరడానికిగాను 133 అడుగులు ఎత్తుగల డామ్‌తో బోమకిల ప్రాజెక్టును నిర్మించాలని వారు ఆ వినతిపత్రంలో సూచించారు.

వెంకటగిరికి రెండు మైళ్ళ దూరానగల బొప్పావురం హరిజన కాలనీని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

ఆ కాలనీలో 42 ఇళ్లు వున్నాయి. ప్రతి ఇంటి విలువ 18 వందల రూపాయలు.

కేరళ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

—నేడే శాసన సభలో చర్చ

తిరువేంద్రం, సెప్టెంబరు 25— ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ విజ్ఞప్తి మేరకు కేరళ శాసనసభ నేడు ప్రశ్నోత్తరాల అసంతరం వాయిదా పడింది. మార్క్సిస్టు సభ్యుడు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం పరిష్కారమయ్యేవరకు ఎటువంటి కార్యక్రమం కొనసాగించరాదని తన ప్రభుత్వం భావించినట్టు ఆయన పేర్కొన్నారు

తొలుత, మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఇ. బాలానందన్ అచ్యుతమేనన్ నాయకత్వం వహించిన ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు.

ఇండిపెండెంట్ సభ్యురాలు శ్రీమతి పెన్నమ్మ జాకబ్‌తోసహా ప్రతిపక్షాలన్నీ ఈ తీర్మానాన్ని సమర్థించాయి.

తీర్మానంపై రేపే చర్చ జరగాలని ముఖ్యమంత్రి కోరారు.

సభలో ప్రశ్నోత్తరాలను రద్దుచేసి తీర్మానంపై రేపు ఎల్లాంటి చర్చ జరగాలని స్పీకర్ మొయిద్దీన్‌కుట్టి ప్రకటించారు.

స్పీకర్ ప్రకటన జరిగిన అనంతరం సభ రేపటికి వాయిదా పడింది.

మార్క్సిస్టు నాయకుని హత్య: హోం మంత్రి వివరణ

శనివారంనాడు త్రిచూరులో హత్యగావింపబడిన మార్క్సిస్టు నాయకుడు శ్రీ అజికోడన్ రాఘవన్ విషయం హోం మంత్రి శ్రీ కె. కరుణాకరన్ నేడు శాసన సభలో ప్రస్తావిస్తూ హంతకులను ఎట్టుకొనడానికి సమస్తమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

మార్క్సిస్టు సభ్యులు శ్రీ కె. ఎమ్. జార్జి తెచ్చిన వాయిదా తీర్మానానికి సమాధానం చెబుతూ ఆయన అలా వివరించారు.

అయిదుగురి అరెస్టు

కొచ్చిన్, సెప్టెంబరు 25— మార్క్సిస్టు నాయకుని హత్య సందర్భంగా కమ్యూనిస్టు యూనిటీ సెంటర్ వ్యవస్థాపకుడైన శ్రీ ఎ.వి. ఆయ్యర్‌తోసహా మొత్తం అయిదుగురిని అరెస్టు చేసినట్టు పోలీసు ఉన్నతాధికారి నేడిక్కడ ప్రకటించారు.

అరెస్టయిన వారందరు యూనిటీ సెంటరుకు చెందినవారు.

శ్రీ రమణాకరన్ ప్రకటన

ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, ప్రాథమిక దర్యాప్తు మేరకు మార్క్సిస్టు నాయకుడు రాఘవన్‌పై ఈ నెల 23 వ తేదీన త్రిచూర్‌లో రోడ్డుమీద ఆయన దాడి చేసి పొడిచివేసినట్టు తెలుస్తున్నదని హోం మంత్రి శ్రీ కరుణాకరన్ ప్రకటించారు

పెక్కుమంది సభ్యులు తెచ్చిన వాయిదా తీర్మానాలపై మాట్లాడుతూ శ్రీ రాఘవన్ సెప్టెంబరు 21 వ తేదీనుంచి ప్రీమియర్ లాడ్జీలో వుండున్నారని, 23 వ తేదీ రాత్రి సుమారు 9.40 గంటల వేళ లాడ్జికి తిరిగి వస్తూ వుండగా హంతకులు ఎల్లప్పుడు దుకాణం ఎదుట ఆయనపై పడి పొడిచివేశారని ప్రకటించారు.

పరిహారను నిమిషాలలో పోలీసులు హత్యా స్థలానికి చేరి ప్రత్యక్ష సాక్షులనుంచి వాగ్మూలం తీసుకొనినట్టు. అటు తరువాత హత్యా నేరంపై కేసు రిజిస్టరు చేసుకొనినట్టు మంత్రి శ్రీ కరుణాకరన్ తెలియజేశారు.



ఉదయగిరిలో శ్రీ అల్లూరు రామిరెడ్డి గవర్నమెంటు జూనియర్ కాలేజీకి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ఆహార దాన్యాల సేకరణ

ప్రభుత్వం సంకల్పించినట్టు శ్రీ షిండే వెల్లడి

పాట్నా, సెప్టెంబర్ 24— రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం పెద్ద ఎత్తున ఆహార ధాన్యాలు సేకరించాలని కేంద్ర ప్రభుత్వం కోరుతున్నట్టు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు ఇక్కడ తెలియచేశారు.

ఈ నెల 30న ఢిల్లీలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో ఆహార ధాన్యాల సేకరణ విషయంలో తీసుకోవలసిన చర్యల గురించి సూచనలు ఇవ్వడం జరుగుతుందని శ్రీ షిండే ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఆయన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ ఈ సంవత్సరం ఆహార ధాన్యాల సేకరణను కోటి టన్నుల మేరకు లక్ష్యాన్ని నిర్ణయించవచ్చునన్నారు. విడుదు 80 లక్షల మేరకు లక్ష్యాన్ని నిర్ణయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఆహారధాన్యాల వ్యాపారంలో దళారుల కాకిడిని క్రమేణా తగ్గించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు.

ఖరీఫ్‌పంటల కాలంలో ధాన్యం సేకరణకు 40 లక్షల టన్నుల నుంచి 60 లక్షల టన్నుల మేరకు లక్ష్యాన్ని నిర్ణయించడం జరిగిందని. వీటిలో 40 లక్షల టన్నులు వరి ధాన్యమని మిగిలిన అదు లక్షల టన్నులు ఇతర ఆహార ధాన్యాలు అని కేంద్ర సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే వివరించారు.

నిదుడు ఖరీఫ్ పంటల కాలంలో సుమారు 30 లక్షల టన్నుల మేరకు లక్ష్యాన్ని నిర్ణయించడం జరిగిందని ఆయన చెప్పారు.

అన్ని జీవితావసర వస్తువులు సక్రమంగా సరఫరా కావడానికి వీలుగా పబ్లిక్ రంగంలో వాటి సంపత్తి ఏర్పాట్లను పటిష్టం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర సహాయ మంత్రి శ్రీ షిండే చెప్పారు.

దుర్భిక్షం, వరదల కారణంగా ఆహార ఉత్పత్తులు తగ్గిపోతే వాటిని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతుందా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ ఈ విషయంలో ఒక సిద్ధాంతంగాని లేక ఒక సూత్రంగాని ఇమిడి వుండలేదని అన్నారు.

ప్రభుత్వం పరిస్థితిని పూర్తిగా పరిశీలించి ఒక నిర్ణయం తీసుకొంటుందని అన్నారు.

దుర్భిక్షం గురించి శ్రీ షిండే ప్రస్తావించి దేశంలో కొన్ని ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నాయని పరిస్థితి మెరుగు పడుతున్నదని అన్నారు.

ఖరీఫ్ పంటల పై పరిస్థితి ఇది వరకటి కన్నా ఇప్పుడు మెరుగుపడిందన్న అభిప్రాయాన్ని కేంద్ర సహాయ మంత్రి శ్రీ షిండే వ్యక్తంచేశారు. దుర్భిక్షం వల్ల తీవ్ర పరిస్థితులు ఏర్పడుతాయని ప్రభుత్వం భావించడంలేదన్నారు. దేశంలో ఎక్కడా ఆకలిచావులు సంభవించలేదని అయన చెప్పారు.

కడప జిల్లా వరదలలో ఇద్దరి గల్లంతు

పులివెందుల తాలూకాలో భారీ వర్షాలకు ఆస్తి నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, సెప్టెంబరు 25— భారీ వర్షాల మూలంగా ఈ నెల 11 వ తేదీన పులివెందుల తాలూకా కర్నంగారి ఎల్లెగ్రామంలో 60 ఏళ్ళ ముదునూరి శ్రీ. మూర్తి దాయుడు కొట్టుకుపోయాడు. హరిజనులకు చెందిన గుడిసెలు కొట్టుకుపోయాయి.

రాగిమానిపల్లెలో 60 హరిజన గుడిసెలు కొట్టుకుపోయినట్టు ఇక్కడకు ఆలస్యంగా అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది. 75 వేల రూపాయల ఆస్తి నష్టమని అంచనా.

17వ తేదీన రాయలపురం వెంకగ్రామంలో మరో హరిజనగుడిసెలు కొట్టుకుపోయినట్టు ఆలస్యంగా అందిన వార్తలు తెలుపుతున్నాయి. ఆస్తి నష్టం 20 వేలు.

పులివెందుల నియోజకవర్గం నుంచి అక్టోబర్ 22 వ తేదీన జరగనున్న వార్డుమెంబర్ ఉప ఎన్నికలో పోటీ చేయడానికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కె. చిక్కలింగయ్య నిలుచుటకు సైనట్టు చెంగుపాలు వార్త.

"వరద ప్రమాదం తొలగిపోయింది"

శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ప్రకటన

విశాఖపట్టణం, సెప్టెంబరు 25— వరద ప్రమాదం తగ్గిందని, అయితే, వచ్చే రెండు రోజులవరకు గ్రామాలలో సంబంధం ఏర్పడబోదని తూర్పు నౌకాదళ కమాండర్ వైస్ అడ్మిరల్ ఎస్. కృష్ణన్, శ్రీకాకుళం జిల్లా కలెక్టరు శ్రీపుచపోతిమనాయుడు చెప్పారు.

శ్రీ కృష్ణన్, శ్రీ పుచపోతిమనాయుడు వరద ముంపుకు గురైన ప్రాంతాలను విమానంద్వారా సర్వేజరిపి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

వరదనీటిలో చిక్కుకొన్న గ్రామాలలోని ప్రజలకు రేపు ఆహార పొట్లాలు అందించడానికి రెండు డకోటా విమానాలు కావాలని కోరినట్టు శ్రీ కృష్ణన్ చెప్పారు.

80 కిలోమీటర్ల ప్రాంతం నీటమునిగి వున్నదని, ఇది నిన్నటి వరకు హీర మండలం సబ్ తాలూకావరకు పరిమితమైవుందని. ఇప్పుడు నరసన్నపేట, శ్రీకాకుళం తాలూకాలలోని కొన్ని ప్రాంతాలకు వ్యాపించిందని వారు చెప్పారు. గొట్ట బరాజ్ ప్రాజెక్టు ప్రాంతం అంతా నీటిమునిగివుందని, భద్రత కోసం ప్రాజెక్టు వద్ద పనిచేసేవారు కొంత ఎక్కువని వారు తెలియజేశారు.

వంశధార నది మామూలుగా నాలుగు నుంచి అదు వర్షాంగుల వెడల్పువుంటేది. మహేంద్ర తనయ నది కలిసేచోట అప్పటికి సుమారు ఎదు కిలోమీటర్ల వెడల్పువున్నది. ఇటీవల తిరిగి నాటిన వరి పొలాలు నీట మునిగిపోయాయి. కొబ్బరి తోటలు తడిసిపోయిన తరువాత గాని వంట పరిస్థితి చెప్పలేమని కలెక్టరు అన్నారు.

ప్రాణనష్టం జరగనందుకు శ్రీ కృష్ణన్ సంతోషం వెలిబుచ్చారు. రెండు తుఫానులతో పాటు ఒక నౌకాదళ బృందం నేడు శ్రీకాకుళం బయ

ఇంజనీర్లు, టెక్నీషియన్లు, డాక్టర్లకు ఉపాధి పథకం

మూడు నెలలలో రూపొందించాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

పూనా సభలో కేంద్ర మంత్రి మోహన్‌ధారియా వెల్లడి

పూనా సెప్టెంబర్ 24—

ఉన్నత స్థాయిలో శిక్షణ పొందిన ఇంజినీర్లు, టెక్నీషియన్లు, డాక్టర్ల కోసం మూడు నెలలలో ఒక ఉపాధి కల్పనాపథకం రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించినట్టు కేంద్ర ప్రణాళికల శాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా నేడు ఇక్కడ చెప్పారు.

ఇక్కడ జరిగిన పూనా మునిసిపల్ కార్పొరేషన్ ఇంజినీర్ల వార్షికోత్సవ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ విషయాన్ని తెలియచేశారు.

ఈ నెల 19, 20 తేదీలలో ఢిల్లీలో రాష్ట్ర పరిశ్రమల మంత్రుల సమావేశం జరిగిందని ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఈ ఆదేశం యిచ్చిందని ఆయన తెలిపారు.

దేశంలోని విద్యావంతులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య తొలగించడానికి తగు చర్యలు తీసుకొనే ఉద్దేశంతో నే ప్రభుత్వం రాష్ట్రాలకు ఈ ఆదేశం యిచ్చిందని అన్నారు.

ఇప్పుడు నిరుద్యోగులుగావున్న ఇంజినీర్లు, ఉన్నత స్థాయిలో శిక్షణపొందిన టెక్నీషియన్లు, డాక్టర్లకు నాల్గవ ప్రణాళిక ఆఖరు అయ్యేసరికి ఉద్యోగ అవకాశాలు అందివస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

3,51,837 మంది నిరుద్యోగులు

ఆగస్టు నెలాఖరుకు రాష్ట్రంలో వున్నట్టు అధికార సమాచారంలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 24— 1972 సంవత్సరం ఆగస్టు నెలలో రాష్ట్రంలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో 31,333 మంది ఉద్యోగాలకోసం తమ పేర్లు రిజిష్టరు చేయించుకొన్నారు. ఆ నెలలో 1613 మందికి ఉద్యోగవసతి చూపించడం జరిగింది. రాష్ట్రంలో ఆగస్టు నెలాఖరుకు పేర్లు రిజిష్టరు చేయించుకొన్న వారు 3,51,837 మంది వున్నట్టు నేడు విడుదల చేసిన అధికార ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

ఆగస్టు నెలలో ప్రయివేటు, ప్రభుత్వ రంగాలు రెండింటికి చెందిన 735 మంది యజమానులు తమ సంస్థలలో 2973 ఖాళీలు ఉన్నట్టు తెలియజేశారు. ఆ ఖాళీలుగాను 16,868 మంది తగిన అభ్యర్థుల పేర్లను పంపించడం జరిగింది.

ఆ నెలలో ఉద్యోగవసతి కల్పించిన వారిలో 204 మంది స్త్రీలు. 136 మంది షెడ్యూల్డు తరగతికి, 28 మంది షెడ్యూల్డు జాతులకు చెందినవారు ఉన్నారు.

నెలాఖరుకు పేర్లు నమోదుచేయించుకొని నిరుద్యోగులుగా ఉన్న 3,51,837 లోను, 23,818 మంది షెడ్యూల్డు తరగతులకు, 1682 మంది షెడ్యూల్డు జాతులకు చెందినవారు.

నిరుద్యోగులుగా ఉన్నవారిలో 158,343 మంది మెట్రిక్యులేట్లు. 23,334 మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారు.

సిమ్లాలో కరెన్సీ వర్షం

సిమ్లా, సెప్టెంబరు 24— దేశంలో కొన్ని ప్రాంతాలలో వర్షపు చుక్కకోసం ప్రజలు వొళ్ళంతా కళ్ళు చేసుకొని మిన్నువంక చూస్తుంటే, మొన్న ఇక్కడ కొన్ని వందలమంది ప్రజానీకం అయిదు, పది రూపాయల నోట్ల వర్షం కురుస్తుంటే కళ్ళప్పగించి చూశారు. ఇక్కడి ప్రధాన తపాలా కార్యాలయం రెండో అంతస్తునుంచి ఈ కరెన్సీ వర్షం కురుస్తుండగా కొంతమంది వాటిని ఎదుకొని గుండ్రేలు అంతర్ధానమై పోయారు.

ప్రధాన తపాలా కార్యాలయానికి నిప్పంటుకొని దగ్ధమైపోతుంటే ఎవరో ఒక వ్యక్తి మంటల్ని లెక్కచెయ్యకుండా భవనంలో ప్రవేశించి, అందులో మిగిలిపోయిన వాటిని రక్షించడానికి ప్రయత్నం చేస్తూ కరెన్సీ నోట్లను కిటికీగుండా విసిరివేశాడు.

విజయవాడలో పోలీసుల వార్షిక ఆటల పోటీలు

కృష్ణాజిల్లా పోలీసు అధికారుల ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 24— కృష్ణా జిల్లా పోలీసు వార్షిక ఆటలపోటీలలో రైల్వే ఆర్మ్డ్ రిజర్వుపోలీసులు కెప్టెన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. యస్. కరణ్‌సింగ్ నాయకత్వాన టీమ్‌కు ఛాంపియన్‌షిప్ దక్కింది. శ్రీ నాదరల్లికి ప్రథమ బహుమతి, శ్రీ హెచ్ సోమయ్యకు ద్వితీయ బహుమతి లభించాయి.

పోలీస్ ఆటల పోటీలలో జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లకు చెందిన రక్షకభటులు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ కుమారస్వామి రెడ్డి ముఖ్య అతిథిగా వ్యవహరిస్తూ జిల్లాలో పోలీసు క్రీడల అభివృద్ధి నిమిత్తం వెయ్యి న్నూట పదహారు రూపాయలు బహూకరిస్తున్నట్టు ప్రకటించారు.

జిల్లాలో అనేక సమస్యలు ఎదురైనా ప్రజల ఆస్తిపాస్తులను కాపాడుతూ అతి చాకచక్యంగా శాంతి భద్రతలను కాపాడుతున్నందుకు జిల్లా పోలీసు సూపరింటెండెంటును ఆయన సభ్యులందరి అభినందించారు.

మునిసిపల్ ప్రత్యేకాధికారి శ్రీ పార్థసారథిరావు హయాంలో పోలీసు అధికారులు విజయవాడపట్టణంలో జరిగే ప్రమాదాలను అరికట్టుటకు ప్రయత్నింపగిలరనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

సమావేశానికి కృష్ణా జిల్లా సెషన్సు జడ్జి శ్రీ యం. సేతుమాధవరావు అధ్యక్షత వహిస్తూ ఒలింపిక్ ఆటలలో ఇండియా జట్టు విజయాన్ని సాధించలేకపోయినందుకు విచారాన్ని వెలిబుచ్చారు.

ఆటల పోటీలను ఐక్యతతో కలసికట్టుగా నిర్వహించవలసిన అవసరం వున్నదని అన్నారు. ఆటలలో పాల్గొనడంవల్ల ఆరోగ్యం మెరుగుపడగలదని, అదే మహాభాగ్యమని ఆయన పేర్కొన్నారు.

జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి నిర్మలా కుమారస్వామిరెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు.

పోలీసుల ఆటల పోటీలు నేటి సాయంత్రం మూడు గంటలకు స్టేడియం గ్రౌండ్స్‌లో ఇక్కడి ప్రారంభమయ్యాయి. రాత్రి ఏడున్నర గంటలకు అంతమయ్యాయి పోటీలను తిలకించడానికి వేలాది ప్రజలు వచ్చారు.

సభానంతరం పోలీసు డ్రిల్లు జరిగింది. రకరకాల బాణాసంచా కాల్పుల అనంతరం కాగడాల ప్రదర్శన ప్రేక్షకులను బాగా ఆకర్షించింది.

తొలుత జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీరామ్ కుమార్ స్వాగతం చెప్పారు పట్టణ డి. ఎస్. పి. శ్రీ మురళీధర్ వందన సమర్పణ చేశారు.

పెదవాల్తేరులో ప్రత్యర్థివర్గాల సంఘర్షణ వివరాలు

విశాఖపట్నం, సెప్టెంబరు 25— "పెదవాల్తేరు ఫ్రెండ్స్ యూనియన్ క్లబ్బు కార్యదర్శి శ్రీ బి. రామారెడ్డి ఈ కింది విధంగా తెలియజేశారు:

"20 వ తేదీ "ఆంధ్రజ్యోతి" ఆయిదవ పేజీలో "పెదవాల్తేరులో ప్రత్యర్థి వర్గాల మధ్య సంఘర్షణ" అనే శీర్షిక కింద ప్రచురించినది నిజం కాదు. ఒక స్త్రీ రొమ్ములను కోసివేయడం కాని, మరికొంతమందికి కత్తి గాయాలు తగలడంకాని జరగలేదు.

జరిగిన సంఘటన: 16 వ తేదీ రాత్రి సుమారు పది గంటలకు ఒక స్త్రీ రోడ్డుపై ప్రక్కగా పరుగుదాడికి వెళ్ళగా, ఆ పేరు పాన నివసిస్తున్న ముగ్గురు పోకిరి యువకులు తమ నివాసానికి సమీపాన ఆమె కూర్చున్నదని చూస్తున్నందుగా ఆమె కుమారుడు వచ్చి కలుగజేసుకొనగా అతనిని ఆ యువకులు కొట్టారు.

మరునాడు కొంతమంది యువకులివారు ముఖాముఖి కలియబడి దూషించుకొని, రాళ్ళు రువ్వికొన్నారు. కొద్దిమందికి స్వల్ప గాయాలు తగిలాయి. పోలీసువారు వచ్చి కొందరిని కస్టడీలోకి తీసుకొని దర్యాప్తు జరుపుతున్నారు."

కేరళ అసెంబ్లీలో ఎనమండుగురు సభ్యులుగల పోకిరీల వర్గం అత్యుత్సాహపడి

మంత్రివర్గంపై బూర్జువాస్థులు ప్రతిపాదించనున్న అవిశ్వాస తీర్మానాన్ని బలపరచడానికి నిశ్చయించినట్టు కోడికోడ్ వార్త.

తాడేపల్లిగూడెంలో మునిసిపల్ పారిశుద్ధ్యపు పనివారి నిమిత్తం నిర్మించిన కాలనీకి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరు శ్రీ ఎం. లోకనాథం ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

ధాన్యం లారీని పట్టిఇస్తే రూ. 1000 బహుమతి

చిత్తూరు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) శ్రీకాళహస్తి సెప్టెంబర్ 24—

తమిళనాడు-మైసూరు రాష్ట్రాలకు అక్రమంగా ఆహారధాన్యాలను తీసుకొనివెళ్ళే ఏ లారీనైనా పట్టిఇచ్చేవారికి వెయ్యి రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చిత్తూరు జిల్లాలో పర్యటిస్తూ జిల్లాలోని బంగారుపాళెం, వరదరెడ్డి, పుంగనూరు ప్రాంతాలను సందర్శించి అయా ప్రాంతాలలో జరిగిన సభలలో ప్రసంగించారు.

సభలలో అయనకు స్థానిక ప్రజలు తమ ప్రాంతాలలో కరవు పనులను ప్రారంభించాలని, బావులకు పూడికలుతీయించి వాటిని లోతుగా త్రవ్వించాలని, చిన్న నదులకు ఆనకట్టలు కట్టించాలని, అధిక సంఖ్యలో చౌకడిపోలు ఏర్పాటు చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి ప్రజల విజ్ఞప్తులకు జవాబు చెబుతూ సరూపానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొనడానికి ప్రజలు సన్నద్ధం కావాలని అన్నారు.

ఇరుగు పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా ఆహారధాన్యాలు రవాణా కాకుండా నిరోధించడానికి ప్రతిదివ్యక్తి కృషి చేయాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తమిళనాడు, మైసూరు రాష్ట్రాలకు ధాన్యం నిల్వలను అక్రమంగా తీసుకొని వెళ్ళే ఏ లారీనైనా అట్టుతగిలి దాచిపి అధికారులకు అప్పగించేవారికి వెయ్యి రూపాయల పారితోషికం ఇవ్వడం జరుగుతుందని అయన చెప్పారు.

ధాన్యం అక్రమ రవాణా నిరోధించకుండా అధిక సంఖ్యలో చౌకడిపోలు ప్రారంభించవలసిందని కోరినందువల్ల ప్రయోజనం ఏమీ పుండిదని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. ధాన్యం అక్రమ రవాణా ఆపివేయకపోతే పరిస్థితులు చక్కబడడానికి వీలు కలుగుతుందని అన్నారు.

ఈ జిల్లాలో అసంఖ్యాకంగా నిలిచిపోయిన ఇరిగేషన్ పథకాలను పూర్తిచేయడానికి కృషి జరుగుతుందని, వీటికోసం ఐదు లక్షల రూపాయలను పెంచించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. కొండలనుంచి ప్రవహించే నీటిని ప్రజల సహకారంతో చెరువులకు నిల్వించడానికి కృషి జరుగుతుందని అయన తెలిపారు. భూసంస్కరణల అమలుతోపాటు పట్టణ ఆస్తులకు పరిమితులు విధించడం జరుగుతుందని అయన చెప్పారు.

కలికిరిలో పవర్ స్టేషన్ ప్రారంభోత్సవం

కలికిరిలోని 132 కిలోవాట్ల భారీవిద్యుత్ కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీమతి ధవళం జయప్రద అధ్యక్షత వహించారు.

సభలో కాసన వక్తయిన శ్రీ అమరనాథ రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ కె. వి. శ్రీనివాసరావు నివేదికను సమర్పిస్తూ ఈ విద్యుచ్ఛక్తి స్టేషన్ నిర్మాణానికి ఒక కోటి రూపాయలు వెచ్చించినట్టు తెలియజేశారు.

దీనివల్ల 640 గ్రామాలకు ప్రయోజనం చేకూరిందన్నారు. సభలో రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ గోపాల్‌నాయుడు మాట్లాడుతూ దుర్భిక్ష ప్రాంతాలలోని ప్రజలకు సహాయం చేయడానికి ప్రభుత్వం చేస్తున్నట్టు తెలిపారు. అయాప్రాంతాలలో ప్రారంభించిన పథకాలు, సహాయ కార్యక్రమాల గురించి వివరించారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం మూడు ముఖ్యమైన అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు, పథకాలను మాత్రమే అమలు జరుపుతుందన్నారు. ఆ మూడు అంశాలు వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పన, మంచినీటి వసతి, ఆహారధాన్యాల సరఫరాలకు సంబంధించిన పని అన్నారు.

ఇరిగేషన్ బావులకు విద్యుత్తు

ఈ విద్యుత్కేంద్రంవల్ల విద్యుత్ సప్లయి సక్రమమని స్థిరీకరించవచ్చునని, ఇరిగేషన్ బావులకు విద్యుత్ పుష్కలంగా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

చెల్లించవలసిన సొమ్ము ప్రజలు చెల్లించకుండా విద్యుత్ బోర్డును చిక్కులలో పెట్టవద్దని కోరారు.

కిరాయిదారులనుబట్టి రాయలసీమ కడపిన 150 సంవత్సరాల నుంచి కరవుకు గురి అవుతున్నదని, శాశ్వత పరిష్కారాలు పథకాలను రూపొందించవలసిన అవసరత కలదని శ్రీ పి. వి. పేర్కొన్నారు.

22 వేల బావులకు విద్యుత్ సప్లయి చేయగలమని బోర్డు హామీ ఇచ్చిందని, అయితే, ఇంకా పదివేల బావులకు సప్లయి చేయవలసిందిగా తాను కోరినట్టు, దానికి కూడా బోర్డు అంగీకరించినదని అయన అన్నారు.

పదిహేను కోట్లవరకు భూమి నిస్తు బకాయిలు వున్నవని, భూస్వాములు ఎవరు నిస్తు ఎగవేతకు ప్రయత్నించరాదని అయన కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఇంకా అయిదు రాష్ట్రాలలోపాటు ఓవర్ డ్రాఫ్టు చెల్లించవలసిన పరిస్థితిలో వున్నదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

దళిత వర్గాలను సమీకరించే సంకల్పంతో రాయలసీమ బోర్డు సమితి సమావేశాలు, శాసనసభ్యులతో సంప్రతిస్తున్నదని అయన వివరించారు.

కరవు నహాయ కార్యక్రమాలను అందుకోసమై మంజూరుచేసిన గ్రాంటులతో పూర్తి చేయాలని అన్నారు.

మంత్రి శ్రీమతి జయప్రద ప్రసంగిస్తూ రాష్ట్రంలోని ఏ ఇతర జిల్లాకన్నా చిత్తూరు జిల్లాలోని గ్రామాలు దుక్కువగా విద్యుత్ సప్లయి జరిగిందని అన్నారు.

టాంజానియా, ఉగాండాల సంఘర్షణ

స్వేచ్ఛ చెప్పడానికి పంచసూత్ర పథకానికి ఆమోదం

నైరోబి, సెప్టెంబర్ 24— దారం రోజులుగా సాగుతున్న సంఘర్షణను పరిష్కరించడానికి టాంజానియా, ఉగాండాలు అమోదించినట్టు. ఈ సంధ్యంలో అయిదు అంశాల పథకానికి సమ్మతించినట్టు సోమాలి విదేశాంగ మంత్రి ఒమర్ తెలిపారు.

ఈ పథకం వివరాలు చెప్పడంవలనికి అయన నిరాకరించారు.

గ్రామాల విద్యుత్ సరఫరా ఏర్పాట్ల పరిశీలన

కేంద్రంచే కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— గ్రామీణ ప్రాంతాలలోని విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్ల విషయంలో రైతులు తమకు విద్యుత్తు వినియోగాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులు ఎటిలోని వాటిని తొలగించడానికి తీసుకోవలసిన చర్యలను సూచించడానికి కేంద్రప్రభుత్వం, ఇ. గెనన్ విద్యుచ్ఛక్తిశాఖ ఉప మంత్రి శ్రీ బి. ఎస్ కురీల్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది.

క్రిందటి నెలలో జరిగిన కేంద్ర విద్యుచ్ఛక్తి సలహా మండలి మూడవ సమావేశం చేసిన ఒక ప్రతిపాదనను పురస్కరించుకొని ప్రభుత్వం ఈ కమిటీని నియమించింది.

ఈ కమిటీ సభ్యులు ఆరు నెలలలో తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి సెప్టెంబర్ 24 వ తేదీన మాట్లాడుతూ తాను సూచించిన ఇతర నేత్ర చికిత్సా పథకాన్ని అనుసరించి ప్రస్తుత సంవత్సరంలో ఒక లక్ష ఆపరేషన్లు చేయడానికి సిద్ధమయినట్టు తెలియజేశారు.

దేశంలో కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆందోళన

బొంబాయి సభలో రక్షణ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబర్ 24—

సోషలిజం మీద విశ్వాసంవున్నవారు దేశంలోని కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆందోళన చేయాలని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ కోరారు.

అస్పృశ్యత, కులవ్యవస్థ నిర్మూలనకు ప్రముఖ మహారాష్ట్ర సంఘ సంస్కర జ్యోతిపూలె స్థాపించిన "సత్యశోధక్ సమాజ్" శతజయంతి దినోత్సవాలను ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ రామ్ ఇక్కడి పై విషయం చెప్పారు.

సోషలిజం, కులవ్యవస్థ కలదాని నిరసన ఒకటి కొనసాగలేవని అయన అన్నారు.

దేశం సెక్యులరిజానికి, ప్రజాస్వామ్యానికి అంకితమైందని, కులవ్యవస్థ దానిని పటిష్టంచేయలేకోగా, బలహీనపరుస్తున్నదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

సాంఘిక విప్లవం రావలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పి, సాంఘిక సంస్కరణలు లేకుండా ఆర్థిక విప్లవం వల్లనే వా సవ సోషలిజం స్థాపించలేమని మంత్రి చెప్పారు.

తమిళనాడులో కార్మిక అశాంతి పెచ్చు పెరుగుతున్నదన్న ఆరోపణను ముఖ్య మంత్రి శ్రీ కరుణానిధి ఖండించినట్టు కోయంబత్తూరు వార్త.

కొత్తగూడెంలో "ప్రకాశం స్టేడియం"

సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ ప్రకటన

కొత్తగూడెం, సెప్టెంబరు 25— ఇక్కడ అయి ఎకరాలలో నిర్మించే స్టేడియంకు "ప్రకాశం స్టేడియం" అని నామకరణం చేస్తామని సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజరు శ్రీ వి.ఎల్. కర్వాండే మొన్న ఇక్కడి ప్రకటించారు. అధికారంగా పోస్టాఫీసు జంక్షన్‌నుంచి చుమ్మరిదీ వరకు వున్న రోడ్డు పేరును ప్రకాశం రోడ్డు అని పేరు పెడతామని కూడా అయన చెప్పారు.

ఇక్కడి ఒక కాలనీకి ఇలతరువుండి ప్రకాశంకాలనీ అని పేరుపెట్టారు.

విజయవాడలో సిటీ బస్సు దగ్ధం

రైల్వే స్టేషన్ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబర్ 24—

గొల్లపూడి నుంచి పోరంకి వెడుతున్న నంబర్ వన్ సిటీ బస్సు నేటి సాయంత్రం రైల్వేస్టేషన్ వద్ద ట్రాఫిక్ ఐలెండును గుద్దుకొని ఇద్దరు వ్యక్తులను గాయపరచగా అక్కడవున్న ప్రజలు ఉద్రేకపడి దానిని తగులబెట్టినట్టు తెలుస్తున్నది.

జిమారం నుంచి విజయవాడ ప్రాంతానికి కూలీపనులు చేసుకొనుటకు గొణుమూరి కమలమ్మ (40 సంవత్సరాలు) గేనగాని అప్పులయ్య అనే 10 సంవత్సరాల కుర్రవాడు అప్పుడే రైలు దిగి రైల్వే స్టేషన్ ఎదుటగా వున్న ట్రాఫిక్ ఐలెండ్ వద్ద కూర్చున్న సమయంలో ఈ సంఘటన జరిగినట్టు శ్రీకి. బాధితులకు బలమైనగాయాలుతగులగా వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చినట్టు తెలిసింది. అప్పులయ్య స్థితి ప్రమాదకరంగా వున్నట్టు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టరు తెలియచేశారు.

సిటీబస్సు ఐలెండును గుద్దుకొన్న వెంటనే అక్కడి చేరిన ప్రజలు ఉద్రేకపడి ఉప్పలోపలవున్న సీట్లను బస్సుకింద పడవైచి నిప్పు అంటించినట్టు, అదిపూర్తిగా తగులబడిపోయినట్టు తెలిసింది. ప్రమాద వార్త తెలియగానే అగ్నిమాపకదళంవచ్చి మంటలను ఆర్పివేసింది.

సంబంధిత ఒకటి సిటీబస్సు గొల్లపూడి నుంచి ప్రకాశం విగ్రహం. అనుమతి రోడ్డులమీదుగా రైల్వేస్టేషన్‌కు వెళ్ళి అక్కడి ప్రయాణీకులను దిగబెట్టుకొని గాంధీనగరంలోని వీధెంటురోడ్డు మీదుగా పోరంకి వెళ్ళవలసివున్నది. కాని ముందుగా వెళ్ళే బస్సును అధిగమించి వెనుకటుగాను ప్రకాశం విగ్రహం వద్దనుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్ళి సిమెంటు రోడ్డుమీదుగా తప్పుదారిని ఈ బస్సును మళ్ళించినట్టు తెలియవచ్చింది.

అనంతరం కారిపోయిన బస్సును అయిదవ పట్టణ పోలీసు స్టేషనుకు ట్రాలీలోనికి వెళ్ళాలని తెలిసింది.

గత నెలలో రైల్వే అనుమతి వద్ద సైకిళ్ళను వెడుతున్న ఒక కుర్రవాని మీదుగా బస్సు పోగా, అక్కడ చేరిన ప్రజలు బస్సులోని సీట్లు అయిదువేసి నిప్పుంటించారు.

ఎటాణంలోనే వున్న రోడ్డు ట్రాన్సుపోర్టు అధికారి మరి నడుగుటకు బ్రేక్ ఇన్ స్పెక్టర్ బస్సు కైమింగులను. అవి ఏ దారిలో పోతున్నాయనే విషయాన్ని గమనించకపోవడంవల్లనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అందరు అన్నారు.

ప్రతి బస్సు రోజుకు ఆరు ట్రిప్పులు మాత్రమే తిరగవలసి వున్నదని. కాని అదే కాలంలో ఎనిమిది ట్రిప్పులు తిరగడానికి అనుమతిని ట్రాన్సుపోర్టు అధికారులు ఇచ్చివుండడం వల్లనే ఇలా నిబంధనలు అతిక్రమిస్తున్నట్టు. అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

మండపేట సహకార సంఘం ఎన్నికలు

మండపేట, సెప్టెంబరు 24— తూర్పు గోదావరి జిల్లా మండపేట కొఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు ఈ నెల 21 వ తేదీన ఉద్రిక్త వాతావరణంలో ప్రారంభమై పోలీసు అధికారులు, పౌర ప్రముఖుల సమక్షంలో ప్రశాంతంగా ముగిసినవి. ఈ ఎన్నికల ప్రభావం జిల్లా రాజకీయాలలో చాలా కీలక పాత్ర వహించనున్నది.

మండపేట కొఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి ఈ క్రింది వారు కార్యవర్గంగా ఎన్నుకొనబడినారు. అధ్యక్షులు: శ్రీ ఎలూరి రామ్మూర్తి అనే బొడియ్య. ఉపాధ్యక్షులు శ్రీ గొదవరి సుబ్బారావు కార్యదర్శి: వేగుళ్ళ పాపయ్య. కార్యవర్గం: సర్వశ్రీ పాలవల్ల అప్పాలు. పల్లూరి అమ్మన్న. నూని చినసూరయ్య. మూ పి. చేతూరి తిరుపతిరావు. యినుము త్తి సుబ్రహ్మణ్యం, పల్లూరి సూర్యమోహనరావు రాజమండ్రి కొఆపరేటివ్ రిజిస్ట్రారు ఎన్నికలు నిర్వహించారు.

నిషేధాజ్ఞలు

కాకినాడ, సెప్టెంబర్ 25— తూర్పు గోదావరిజిల్లా మండపేట పట్టణంలో ఇటీవల కొఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి జరిగిన ఎన్నికల సందర్భంగా ఎర్పడిన ఉద్రిక్తతనిమిత్తమై అలమూరు తాలూకా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీ కె. క్రిష్ణారావుగారు మండపేట పురపాలక సంఘం ఎరియాలో 144 వ సెక్షను సెప్టెంబర్ 28 వ తేదీ సాయంత్రం ఆరు గంటల వరకు విధించారు. పట్టణంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు నేటి వరకు జరగలేదు.

తూర్పు గోదావరిలో 16 వేనెక్కమీ శిబిరాలు

కాకినాడ, సెప్టెంబర్ 25— తూర్పుగోదావరిజిల్లా అంతటా 16 కేంద్రాలలో వేనెక్కమీ శిబిరాలు ఈనెల 14 వ ప్రారంభమయ్యాయి. అనంతరం, రమ. రామచంద్రపురంలో ని శిబిరాలలో మంచి ఫలితాలు ఎస్తున్నాయని. మొదటిరోజున 200 ఆపరేషన్లు జరిగినట్టు వార్తలు తెలుస్తున్నాయి.

ఇండియా, రష్యా ప్రణాళిక సంస్థలమధ్య సహకారం

ఉభయదేశాల మధ్య అంగీకారం

మాస్కో, సెప్టెంబర్ 24— ఇండియా ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడిక్కడ నుంచి లండన్ వెళ్ళారు.

అయన మాస్కోలో అయిదు రోజుల పాటు వున్నారు. ఇండియా-సోవియట్ యూనియన్ల మధ్య ఆర్థిక సహకారం పెంపులను గురించి అయన రష్యన్ నాయకులతో సంప్రతింపులు జరిపారు.

శ్రీ ధార్ నిన్న సోవియట్ ప్రణాళిక శాఖ మంత్రి నికొలాయ్ బైబకోవ్‌తో దాదాపు మూడు గంటలసేపు సంప్రతింపులు జరిపారు.

రెండు దేశాల ప్రణాళిక సంఘాల మధ్య సహకారం పెంపులకు, అభిప్రాయాల మార్పిడికి ఒక సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

వచ్చే జనవరిలో రష్యా ప్రణాళిక మంత్రి వస్తే సందర్శించినప్పుడు ఈసంస్థను ఏర్పాటుచేయవచ్చు.

రాష్ట్రపతి ఆమోదముద్ర పొందిన బిల్లులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— రాష్ట్రాలు రూపొందించిన ప్రముఖ శాసనాలకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది. వాటిలో కొన్ని తమిళనాడు వ్యవసాయ కూలీల వేతనాల (సవరణ) బిల్లు. బొంబాయి బిల్డింగ్ రెవిన్యూ, రెంట్ స్ట్రక్చర్ బోర్డు (సవరణ) బిల్లు, మోటారు వాహనాల (పేరుమోయిన సవరణ) బిల్లు, ఇండియన్ స్టాంప్ (ఎత్తివేయడం-గాల్) సవరణ బిల్లులు.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

శ్రీ రామకృష్ణ పిక్చర్సు పదావళి. అన్నవరపు లంక. 2 కి సొయ్యావన్. (1) కూలుడు-కోలాలు (2) సతీఅనసూయ (3) పెద్ద మనుషులు (4) సవతికొమరు (5) గందరగోళం కుటుంబం నెం. 3 రూ 4.000/- గెల్చండి. వివరాలు 6-10-72 ఆంధ్రజ్యోతి పేజీలో చూడండి.

వేలం నోటీసు

కాపు నెం. A. P. P. 9388

హిందుస్థాన్ అంబాసిడరు (1965 మోడలు గల కారు) కండిషనులో నున్నది.

ది. 2-10-72 తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్రా ఫైనాన్సు అండ్ జనరల్ ఏజెన్సీస్ (కాకినాడ) ఆఫీసువద్ద వేలం చేయబడును. పాటలో పాల్గొనదలచినవారు, పాట ప్రారంభించుటకు ముందు రు. 1000/- లు (అక్షరాల ఎనిమిది వందల రూపాయలు మాత్రం) డిపాజిట్టు చేయవలెను. పాట ఖాయపరిచిన వెంటనే 4 వంతు సొమ్ము రద్దు అయిన బ్యాలన్సును 48 గంటలలో చెల్లించి బండిని దెలివరీ తీసుకొనవలెను. బండిని చూడదలచినవారు, ఆంధ్రా ఫైనాన్సు అండ్ జనరల్ ఏజెన్సీస్ ఆఫీసు పనిచేయుచున్న కాలములో ఎప్పుడైనను చూడగోరవచ్చును.

పాటను ఖాయపరచుటగాని, లేక రద్దు చేయుటగాని ఏ కాలమందైనను మేనేజింగ్ డైరెక్టరు సర్వహక్కులు గలవు.

ఆంధ్రా ఫైనాన్సు అండ్ జనరల్ ఏజెన్సీస్,
మెయిన్‌రోడ్, కాకినాడ-1.
ఫోను: 755 (ఆఫీసు)
756 (ఇల్లు)

తాడికొండ గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

Roc. No. 133/72 A1 తేదీ 22-9-72

గుంటూరు తాలూకా తాడికొండ గ్రామ పంచాయతీలో రోడ్లు పనులు, సైడ్ కట్టుట మొదలగు పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు ఈ దిగువ చేప్రాలుగల వారిచే ది. 4-10-72 తేదీ బుధవారము సాయంత్రం గం॥ 4-00 ల వరకు అందుకొనబడును. అదే రోజు గం॥ 4-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. ఇతర వివరములు పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పనుల సంఖ్య	పనుల వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావతు
		రు.	రు.
17	1. గ్రావెలుతో రోడ్లు వేయుట	26,550/-	1,330/-
	2. మెటల్ ప్యాచింగ్		
	3. స

గిద్దలూరు సమితిలో దుర్భిక్షనివారణకృషి

దాదాపు జరగనట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు, సెప్టెంబరు 25— ప్రకాశం జిల్లాలో గిద్దలూరు సమితి విస్తీర్ణమిది. 653.5 చదరపు మైళ్ళ విస్తీర్ణంతో, 1,01,800 జనాభా కలిగివున్నది. 105 చిన్న తరహా జలాధారాలు వున్నాయి. వ్యవసాయోపకరమయిన 2,157 బావులు వున్నాయి.

వర్షంపైనే ఆధారపడి ముమ్మందుగ పోసికొన్న వరినారు నెల్కరితమే ఎండిపోయాయి. వ్యవసాయానికి ఉపకరించే బావులలో నీరులేక బావులకింద సాగు చేస్తున్న తూములుకూడ వీడుపడిపోయాయి. తొలకరి వర్షాలపై ఆధారపడి వేసిన సజ్జ, జొన్న, కొర్ర, వేరుశెనగ మొదలయిన పైర్లు ఎండకుఎండి కేవలం పశుగ్రాసానికి మాత్రమే పనికి వచ్చింది.

ఈ ప్రాంతాన మొన్న 140 ఎకరాల చీని తోటలు పోయాయి.

సమితిలో వున్న 1,33,000 పశు సంపదలో చాల భాగం అరణ్యాలలోనే నివసిస్తున్నది.

సమితిలో ప్రతి గ్రామానికి ఒక చిన్న తరహా నీటి పారుదల సౌకర్యాన్ని కల్పించడం ప్రభుత్వం విధి అని బావులను లోతు చేయడానికి సత్వర సహాయం అవసరమని ప్రజలు అంటున్నారు.

ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చడానికి ధనాన్ని మంజూరు చేసినట్టు పత్రికలలో కనుపిస్తున్నదే కాని, ఇక్కడ కనపించడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

నేటివరకు ఏవిధమైన సహాయక కార్యక్రమాలను అమలు జరపలేదని. అధికారుల మందకొడి తనమే ఇందుకు కారణమని బాధితులు చెబుతున్నారు.

సమితికి కేవలం లక్ష రూపాయలను మాత్రమే మంజూరు చేసినట్టు తెలియవచ్చినది. అంచే తలకొక రూపాయి మంజూరైన నిధిని సంతోషం విడుదల చేయలేదని. ఏ ఒక్క కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం వారు ఇవ్వటికి చేపట్టలేదని ప్రజలు పేర్కొంటున్నారు.

చిన్నతరహా జలాధారాలేకాక గుండ్లమోటు, అసంపూర్ణంగావున్న సగిలేటి కాల్వ వంటి మధ్యతరహా ప్రాజెక్టులను శాశ్వత కరవు నివారణ పథకం కిందకు తీసుకోవలెనని ప్రజలు కోరుతున్నారు.

చనుబండలో గంజి కేంద్రం

చనుబండ, సెప్టెంబరు 25—కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా చనుబండలో 19 వ తేదీ ఉదయంనుంచి వరద సంఘంవారు. గ్రామ పెద్దలు, దాతలు కలసి శ్రీ కొత్త గుండ్ల వెంకట నారాయణ ఆవరణలో అన్నార్తులకు వరద సంఘం అధ్యక్షులు శ్రీ వనమా వెంకటబాలకృష్ణారావు పర్యవేక్షణక్రింద గంజి కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు.

నల్లగొండ సమితికి తక్కావీ బకాయిలు

నల్లగొండ, సెప్టెంబరు 25— వ్యవసాయ బావులను లోతు త్రవ్వించుకోవడానికి, పశుగ్రాసం కొనుగోలు నిమిత్తం నల్లగొండ పంచాయతీ సమితిలోని రైతులకు తక్కావీ ఋణాలకింద జిల్లా కలెక్టరు రు 33 వేలు మంజూరు చేశారు.

నల్లగొండ తహశీల్దారు శ్రీ నరసి రెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీ కె. రంగారెడ్డి. వి. డి. ఓ. అప్పారావులీబేగ్ సమితిలోని పెక్కు ప్రాంతాలలో పర్యటించి ఋణాలను రైతులకు పంచిపెట్టారు.

అనావృష్టి, దుర్భిక్షంవల్ల ప్రజలు మనస్థైర్యం కోల్పోరాదని, కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలని సమితి అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి రైతులకు సూచించారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో 400 చౌక డిపోలు

రెవిన్యూ ఆఫీసర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 25— ప్రజల బియ్యం అవసరాలు తీర్చడానికి పశ్చిమ గోదావరి జిల్లాలో 400 చౌకడిపోలు ప్రారంభించినట్టు జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ కె. సత్యనారాయణరావు నిన్న ఇక్కడ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కిలో బియ్యం ఒక రూపాయి చొప్పున అమ్ముతున్నారు.

కరవు కాలంలో ప్రజల అవసరాలు తీర్చడానికి సరిపడా బియ్యం నిల్వలుజిల్లాలో వున్నాయని ఆహారధాన్యాల కొనుగోలు శాఖాధికారి శ్రీ వి. వీరాస్వామి తెలియజేశారు. ఎస్సెన్స్ దిగుబడి విచ్చే రకాల ధాన్యం మార్కెట్టులోకి రావడం ప్రారంభమైందని అడుగు చెప్పారు.

మునిసిపల్ ప్రాంతంలోని ప్రతివార్డులోను చౌకడిపోలు సమానంగా ఏర్పాటు చేసేటట్టు చూడవలసిందని పౌరులు అధికారులను కోరారు.

ఇరిగేషన్ తరుణంలో గత సంవత్సరంలో రంటే ఈ సంవత్సరం తక్కువ వర్షం పడిందని డి. ఆర్. ఓ తెలియజేశారు.

తమిళనాడు ప్లుక్ పర్యటన మంత్రి శ్రీ ఎస్. డి. సాదిక్ పాషా పదిజిల్లాల పంచాయితీ విషయమై కేరళ ప్రభుత్వంతో చర్చలు జరిపే నిమిత్తం అక్టోబరు మొదటి వారంలో తిరువేంద్రం సందర్శించనున్నట్టు తెలియజేస్తూ వార్త.

కృష్ణాజిల్లా పోలీసు క్రీడోత్సవాల సందర్భంలో ఆటలలో పాల్గొన్న అధికారులలో ప్రథమ బహుమతి పొందిన జిల్లా కలెక్టర్ శ్రీ జి. కుమారస్వామిరెడ్డికి ఆయన సతీమణి శ్రీమతి నిర్మల కుమారస్వామిరెడ్డి బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

గన్నవరం తాలూకాలో నీటి వనరుల స్థితి

కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావుచే పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, సెప్టెంబరు 25— కేంద్ర మంత్రి డాక్టరు కె. ఎల్. రావు ఇటీవల గన్నవరం, బహుబలేంద్రునిగూడెం, చిక్కవరం, బ్రహ్మయ్యలింగం చెరువు, అగిరిపల్లి ప్రాంతాలలో పర్యటించారు.

గొల్లపూడి పంపింగ్ స్కీమ్‌కింద నీరును కాల్వలద్వారా బాహుబలేంద్రునిగూడెంవరకు సరఫరా చేయవలెనని, ఇది పురుషోత్తపట్నం కొండపావులూరు, వెంకట నరసింహాపురం, గోవవరపుగూడెం, బాహుబలేంద్రునిగూడెక గ్రామాలకు సాగుకు ఉపయోగపడుతుందని రైతులు కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు దృష్టికి తెచ్చారు.

ఇందుకు సంబంధించిన వివరాలు, ఎస్టిమేట్ల గురించి శ్రీ కె. ఎల్. రావు వెంట వున్న ఇంజనీర్లతో మాట్లాడారు.

బీమవరానికి డామ్ నిర్మాణం జరగని కారణంగా వందలాదిఎకరాలు సాగుకావడం లేదని. ప్రభుత్వం వెంటనే ఈ డామ్‌ను నిర్మించవలెనని ప్రజలు విజ్ఞప్తిచేశారు.

కొన్ని కాల్వల త్రవ్వకం ద్వారా బ్రహ్మయ్య లింగం చెరువులో అధికంగా నీరు నిలవవుండేట్లు చేయవలేనని కూడా మంత్రికి విజ్ఞప్తిచేశారు.

అగిరిపల్లిలోని గ్రంథాలయాన్ని మంత్రి శ్రీ రావు సందర్శించారు.

డి. ఆర్. ఓ. శ్రీ ఎస్. నారాయణన్, బి. డి. ఓ అబ్దుల్ వహాబ్, ఆర్. ఐ. శ్రీ సూర్యనారాయణ ప్రభృతులు మంత్రి వెంట వున్నారు.

నీరు రాని కాల్వ

గన్నవరం, సెప్టెంబరు 25— కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా తరిగొప్పుల గ్రామానికి ఉత్తరవైపున బుదమేరు అవతల సుమారు మూడు వందల ఎకరాలకు సాగాలంటే నీరు లభించక ఎంటరాలుబడి పూర్తిగా తగ్గిపోతున్నది.

ఈ పొలాలకు ఆగస్టు, సెప్టెంబరు నెలలలో కాని నీరు అందడం లేదని. ఏటానాట్లు చాలా ఆలస్యంగా పడుతున్నాయని, శిస్తుకు కూడా సరిపడే ఆదాయం రావడంలేదని. ఈ పొలాలకువచ్చు కాల్వలను వెంటనే ప్రభుత్వం చేపట్టవలెనని గత సంవత్సరం విజ్ఞప్తి చేసినా నేటి వరకు ప్రభుత్వంచేపట్టలేకపోయినదని తరిగొప్పుల, వేంపాడు రైతు సంఘం కన్వీనరు, శ్రీ కొండా కోటిరెడ్డి తెలియచేశారు.

ఈ పొలాలకు నీటిని అందించే కాల్వ తరిగొప్పుల ప్రాజెక్టు ఛానల్‌నుంచి గాజులవారిడామ్ వద్ద టీలీ మూరజనేనివారి డామ్ మీదుగా వెళ్లాలి దొంకవరకు వున్నది. ఈ కాల్వను ప్రభుత్వం చేపట్టి లోతు, వెడల్పు చేస్తే జూన్‌నెలలోనే నాట్లువడి, ఎకరాకు రెండు పుట్ల వరకు రాలువడి వస్తుంది.

గన్నవరం పంచాయతీకి భవనం

గన్నవరం, సెప్టెంబరు 25— కృష్ణాజిల్లా గన్నవరం పంచాయతీకి సొంత భవనం లేదు. కల్చరల్ క్లబ్బుగా వున్న భవనాన్ని సమితిఅధ్యక్షులు డాక్టర్ సి. ఎల్. రాయుడు, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి పంచాయతీ కార్యాలయం నిమిత్తం అప్పగించారు.

మంత్రి శ్రీ హయగ్రీవాచారి పంచాయతీ సర్పంచ్ శ్రీ కాసీ వెంకటేశ్వరరావుకు దానిని అప్పగించారు.

దీనికి ప్రకాశం భవనంగా నామకరణం చేశారు.

బాలుని హత్య

గన్నవరం, సెప్టెంబరు 25—కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా చెందిన కపశేశ్వరపురంలో షేక్ మస్తాన్ అనే బాలుని పొలంలో పడవేసిన కారణంగా మరణించాడనే నేరారోపణతో చాంద్ బాషా అనే వ్యక్తిని ఇటీవల డి. ఎస్. పి. నాలగవ టౌన్ పోలీసులు అరెస్టుచేసి గన్నవరం జుడిషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచారు.

గన్నవరం జుడిషియల్ ఫస్టక్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఎ. ఎల్. నరసింహారావు విచారణ జరిపి, ముద్దాయిని చెరసాలకు పంపారు.

ముక్కపాడు వంతెన

మంత్రి శ్రీ కాకానిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, సెప్టెంబరు 25— కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ముక్కపాడులో వంతెనకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు.

ఇందుకు సంబంధించిన వివరాలు, ఎస్టిమేట్ల గురించి శ్రీ కె. ఎల్. రావు వెంట వున్న ఇంజనీర్లతో మాట్లాడారు.

బీమవరానికి డామ్ నిర్మాణం జరగని కారణంగా వందలాదిఎకరాలు సాగుకావడం లేదని. ప్రభుత్వం వెంటనే ఈ డామ్‌ను నిర్మించవలెనని ప్రజలు విజ్ఞప్తిచేశారు.

కొన్ని కాల్వల త్రవ్వకం ద్వారా బ్రహ్మయ్య లింగం చెరువులో అధికంగా నీరు నిలవవుండేట్లు చేయవలేనని కూడా మంత్రికి విజ్ఞప్తిచేశారు.

అగిరిపల్లిలోని గ్రంథాలయాన్ని మంత్రి శ్రీ రావు సందర్శించారు.

డి. ఆర్. ఓ. శ్రీ ఎస్. నారాయణన్, బి. డి. ఓ అబ్దుల్ వహాబ్, ఆర్. ఐ. శ్రీ సూర్యనారాయణ ప్రభృతులు మంత్రి వెంట వున్నారు.

నీరు రాని కాల్వ

గన్నవరం, సెప్టెంబరు 25— కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా తరిగొప్పుల గ్రామానికి ఉత్తరవైపున బుదమేరు అవతల సుమారు మూడు వందల ఎకరాలకు సాగాలంలో నీరు లభించక ఎంటరాలుబడి పూర్తిగా తగ్గిపోతున్నది.

ఈ పొలాలకు ఆగస్టు, సెప్టెంబరు నెలలలో కాని నీరు అందడం లేదని. ఏటానాట్లు చాలా ఆలస్యంగా పడుతున్నాయని, శిస్తుకు కూడా సరిపడే ఆదాయం రావడంలేదని. ఈ పొలాలకువచ్చు కాల్వలను వెంటనే ప్రభుత్వం చేపట్టవలెనని గత సంవత్సరం విజ్ఞప్తి చేసినా నేటి వరకు ప్రభుత్వంచేపట్టలేకపోయినదని తరిగొప్పుల, వేంపాడు రైతు సంఘం కన్వీనరు, శ్రీ కొండా కోటిరెడ్డి తెలియచేశారు.

ఈ పొలాలకు నీటిని అందించే కాల్వ తరిగొప్పుల ప్రాజెక్టు ఛానల్‌నుంచి గాజులవారిడామ్ వద్ద టీలీ మూరజనేనివారి డామ్ మీదుగా వెళ్లాలి దొంకవరకు వున్నది. ఈ కాల్వను ప్రభుత్వం చేపట్టి లోతు, వెడల్పు చేస్తే జూన్‌నెలలోనే నాట్లువడి, ఎకరాకు రెండు పుట్ల వరకు రాలువడి వస్తుంది.

గన్నవరం పంచాయతీకి భవనం

గన్నవరం, సెప్టెంబరు 25— కృష్ణాజిల్లా గన్నవరం పంచాయతీకి సొంత భవనం లేదు. కల్చరల్ క్లబ్బుగా వున్న భవనాన్ని సమితిఅధ్యక్షులు డాక్టర్ సి. ఎల్. రాయుడు, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి పంచాయతీ కార్యాలయం నిమిత్తం అప్పగించారు.

మంత్రి శ్రీ హయగ్రీవాచారి పంచాయతీ సర్పంచ్ శ్రీ కాసీ వెంకటేశ్వరరావుకు దానిని అప్పగించారు.

దీనికి ప్రకాశం భవనంగా నామకరణం చేశారు.

బాలుని హత్య

గన్నవరం, సెప్టెంబర్ 25—కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా చెందిన కపశేశ్వరపురంలో షేక్ మస్తాన్ అనే బాలుని పొలంలో పడవేసిన కారణంగా మరణించాడనే నేరారోపణతో చాంద్ బాషా అనే వ్యక్తిని ఇటీవల డి. ఎస్. పి. నాలగవ టౌన్ పోలీసులు అరెస్టుచేసి గన్నవరం జుడిషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచారు.

కోళ్ళ పెంపకం శిక్షణ శిబిరం

తిరుపతిలో నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 25—వాణిజ్య రీత్యా కోళ్ళ పరిశ్రమను నిర్వహించడంలో శిక్షణ ఇవ్వడానికై ఈనెల 12 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు తిరుపతిలోని వెటర్నరీ సైన్సు కాలేజి కోళ్ళ పెంపకం విభాగంలో శిక్షణ కేంద్రాన్ని నిర్వహించారు.

ఇక్కడి రైతుల శిక్షణ కేంద్రం ఆధ్వర్యాన ఈ శిబిరం కొనసాగింది. శిబిరంలో జిల్లాలోని వివిధ పంచాయతీ సమితులకు చెందిన 17 మంది శిక్షణ పొందారు. నీరందరికి ప్రాక్టికల్స్‌తోపాటు తెలుగులో థియరీ పాఠాలు బోధించడం జరిగింది.

శిబిరం ముగింపు రోజున శిబిరంలో శిక్షణ పొందిన వారిని ప్రైవేటు కోళ్ళ పెంపకం కేంద్రాలకు తీసుకువెళ్ళి అక్కడ కొనసాగుతున్న కార్యకలాపాలను గురించి వివరించారు. పౌల్ట్రీ సైన్సు విభాగం అధిపతి డాక్టర్ సుబ్బారాయుడు నాయకత్వాన ఆ శాఖకు సంబంధించిన ఉపాధ్యాయులు కోళ్ళ పరిశ్రమకు సంబంధించిన వివిధ అంశాల గురించి శిబిరం విద్యార్థులకు వివరించారు.

రాష్ట్ర చేనేత కాంగ్రెసు

నిజాబోలు, సెప్టెంబరు 25— ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు కార్యవర్గం సమావేశం 29 వ తేదీన విజయవాడలో జరుగుతుంది. కారణాంతరంవల్ల 27 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాదులో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య తెలియజేశారు.

జాషువ జయంతి

విజయవాడ, సెప్టెంబరు 25— "కళాప్రపూర్ణ" శ్రీ గుఱ్ఱం జాషువ జయంతిసభ 28వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు ఇక్కడి హనుమంతరాయ గ్రంథాలయంలో డాక్టరు జి. వి. కృష్ణారావు అధ్యక్షతన జరుగుతుంది. పెక్కు మంది ప్రముఖులు ఉపన్యసిస్తారు.

హరిజన సంక్షేమానికి ఆకెపాడులో సమగ్ర పథకం

రాష్ట్రమంత్రి శ్రీ బసిరెడ్డిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కడప, సెప్టెంబర్ 25—

ఆకెపాడు గ్రామంలో హరిజన గిరిజనులకు 250 గృహాలను నిర్మించడానికి, భూసార పరిరక్ష నేద్యం కార్యక్రమాలక్రింద చెయ్యి ఎకరాలను చేపట్టడానికి, మంచినీటి సప్లయికి, రోడ్డు వేయడానికి, ఆ 250 ఇళ్ళకు విద్యుత్ సరఫరాకు ప్రతిపాదించబడిన పథకానికి రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి మొన్న ప్రారంభోత్సవం చేశారు.

కాలనీకి శంకుస్థాపన చేయడంద్వారా హరిజనుల గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి తలపెట్టిన పథకానికి ప్రారంభోత్సవం జరిగినట్టయింది.

మంత్రి బసిరెడ్డి రాజంపేట, కోడూరు పంచాయతీ సమితి గ్రామాలలో పర్యటించారు.

జిల్లా కలెక్టరు శ్రీ చంద్రమౌళిరెడ్డి ఈ పథకాన్ని రూపొందించారు.

కాలనీకి మంత్రి శంకుస్థాపన చేస్తూ, హరిజన గిరిజనులు తమ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకొనడానికి చిత్తశుద్ధితో కృషిచేయాలని, ధనిక, నిర్ధనికవర్గాలమధ్య ఏర్పడిన అసమానతలను తొలగించడానికి గాను జాతీయ జీవనంలో అందరితో సమాన స్థాయిలో జీవించాలని, అందుకు అర్హతలను సంపాదించుకొనాలని ఆయన సూచించారు.

కడప జిల్లాలో హరిజన సంక్షేమంపట్ల కలెక్టరు శ్రీ చంద్రమౌళిరెడ్డి చూపుతున్న శ్రద్ధను శ్రీ బసిరెడ్డి కొనియాడారు.

సాయంత్రం మంత్రి మరొక కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. ఆ కాలనీలో 200 ఇళ్లు వున్నాయి.

హరిజన గిరిజనుల వ్యవసాయానికి 300 ఎకరాలు మంజూరు చేశారు.

కేంద్ర మాజీ మంత్రి శ్రీ పార్థసారథి సభకు అధ్యక్షత వహించారు.

పుల్లమ్మపేట సభలో శ్రీ పార్థసారథి ప్రసంగిస్తూ, హరిజనులలో కుటుంబానికి 50 రూపాయల వంతున జిల్లాకలెక్టర్ మంజూరు చేసిన డబ్బును దుర్వ్యయం చేస్తే అందువల్ల ప్రయోజనం ఏమీ వుండదని అన్నారు.

నగదు రూపంలోగాక వస్తురూపంలో సహాయం చేయడం అవసరమని మంత్రి శ్రీ పార్థసారథి కోరారు.

దేశంలోని ఇతర ప్రాంతాలలో హరిజనులతోపాటు ఇతర తెగవారు కూడా దుర్భిక్షానికి గురవుతున్నారని. వారి సంగతి అధికారులకు ఏమీ పట్టలేదని శ్రీ పార్థసారథి అన్నారు.

హరిజనుల పలె జీర్ణావస్థకు, ఆర్థిక బాధలకు గురవుతున్న ఇతర తెగవారికి కూడా ప్రభుత్వం సహాయం లభించేటట్టు చూడాలని. ప్రజలలోనే ఒక వర్గం, మరొక వర్గం మధ్య పక్షపాతం చూపిస్తున్నందువల్ల దుష్ఫలితాలు అప్పుడే కానవచ్చినాయని అన్నారు.

శాసనసభ్యుడు శ్రీ జి. రాములు. శ్రీ వి. శేషారెడ్డి కూడా ప్రసంగించారు.

అకివీడు సభలో శ్రీరత్నసభాపతి మాట్లాడుతూ, తొగరుపేట ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ప్రకటన

కుటుంబానికి 50 రూపాయల వంతున ఇప్పటివరకు ఇస్తున్న తక్కావి ఋణాలను మంజూరుచేయడం అవిచ్ఛిన్నమైనట్టు జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రమౌళిరెడ్డి పుల్లమ్మపేట సభలో ప్రకటించారు.

శ్రీ పార్థసారథి చేసిన సూచనల పురస్కరించుకొని తాని నిర్ణయం చేసినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు.

అయితే, ఈ నిర్ణయం కోడూరు సమితిలోని వారికే వర్తిస్తుందని అన్నారు.

ఇంతవరకు 20 వేల కుటుంబాలకు తక్కావి ఋణాలను మంజూరుచేయడంతో మిగిలిన వర్గాల ప్రజల ఆందోళనకు కారణమైంది.

మంత్రి శ్రీ బసిరెడ్డి ఆహార వాణిజ్య సంస్థ గురించి మాట్లాడుతూ, రాష్ట్రంలోని 19 జిల్లాలలోను దుర్భిక్షం విలయతాండవం చేస్తున్నందున ఏ జిల్లాలోను ఆహార పరిస్థితి తృప్తికరంగాలేదని. అందువల్ల ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని అన్నారు.

ప్రస్తుత దుర్భిక్షం చాలా తీవ్రమైనదని. చాలా సమస్యలను తెచ్చిపెట్టిందని. మంత్రివర్గ సభ్యులందరు ఈ విషయమై వ్యాకులపడుతున్నారని వివరించారు.

రాజంపేట సమితి సర్వసభ్య సమావేశంలో శ్రీ బసిరెడ్డి ప్రసంగిస్తూ, జిల్లాలో ఆహార పరిస్థితిని గురించి ప్రస్తావించారు.

దుర్భిక్ష పరిస్థితులలో ప్రజలు జీవించడానికే సతమతమవుతూ వుంటే వారిని పీడించే వారకులు. అధికారులను ప్రభుత్వం చూస్తూవూరుకొనడాలదని.రాష్ట్రప్రభుత్వం తరఫున తాను హెచ్చరిస్తున్నట్లు మంత్రి శ్రీ బసిరెడ్డి ప్రకటించారు.

నరసరావుపేట ఆర్. డి. ఓ. సేవలు

వీడ్కోలులో ప్రముఖుల ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, సెప్టెంబర్ 25— గుంటూరు జిల్లా నరసరావుపేట ఆర్. డి. జి. శ్రీ ఎస్. నాగభూషణరావు ఇక్కడి నుంచి విజయవాడకు బదిలీ అయిన సందర్భంగా అనేక సంస్థల వారు ఆయనకు వీడ్కోలు ఇచ్చారు.

ఆయన స్థానే శ్రీ ఎస్. బాలాజీసింగ్ వచ్చారు.

భారత స్కౌట్సు, గైడ్సువారు రెడ్‌క్రాస్ హాలులో శ్రీరత్నవరపు రామనాథం అధ్యక్షతన స్థానిక శ్రీ సీతారామస్వామివారి దేవాలయంలో శ్రీ వై. సాంబశివరావు అధ్యక్షతన శ్రీ నాగభూషణరావును సన్మానించారు.

ఇంకా అనేక సంస్థలవారు సభలను ఏర్పాటు చేశారు.

కడపిన తుపాను సందర్భంగా, గత సంవత్సరంనుంచి సంభవించిన కరవు సందర్భంగా ప్రభుత్వం సహాయాన్ని ప్రజలకు అందించడంలో ఆయన చూపిన శ్రద్ధాసక్తులను ప్రశంసిస్తూ, ఈ ప్రాంత ప్రజలకు ఆయన అభిమానపాత్రులయారని సభలో పలువురు ప్రముఖులు ప్రశంసించారు.

శ్రీ నాగభూషణరావు తమ కృతజ్ఞతలను తెలుపుతూ, ప్రభుత్వోద్యోగి తన బాధ్యతగా చట్టాలలో ప్రజలకు సహాయపడడం కర్తవ్యమని. ప్రజల సహకారం లభించినప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కాగలవని అన్నారు.

"వసు చరిత్ర" చతుశ్శతజయంతి

భీమవరంలో వచ్చే నెల 31 న జరపడానికి నిర్ణయం

భీమవరం, సెప్టెంబరు 25— ఇటీవల ఇక్కడి శ్రీ రామరాజభూషణ సాహిత్య పరిషత్తు సర్వస్వాధ్యక్ష సమావేశం శ్రీ తటవర్తి వెంకన్న గుప్తా అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి శ్రీ చుక్కాన గంగిరాజు వార్షిక నివేదిక సమర్పించారు. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ భూపతిరాజు రామకృష్ణంరాజు, ఉపాధ్యక్షులు: శ్రీ తుమ్మలపల్లి మంగరాజు, శ్రీ తటవర్తి వెంకన్న గుప్తా, శ్రీ షేడూరి వెంకటప్రభాకరరావు. కార్యదర్శి: శ్రీ చుక్కాన గంగిరాజు. సహాయ కార్యదర్శులు: శ్రీ ఆర్. ఎస్. ఆర్. శాస్త్రి, శ్రీ ఆర్. కె. మొగసాటి, డాక్టరు బి. ఆదినారాయణ. కోశాధికారి: శ్రీతటవర్తి వెంకటరత్నంగుప్తా. మరి 12 మంది కార్యవర్గం సభ్యులు.

వచ్చే నెల 31 వ తేదీన భీమవరంలో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన "వసు చరిత్ర" చతుశ్శత జయంతిని జరపడానికి, ఆ సందర్భంగా శ్రీ కోవెల సుప్రసన్నాచార్య సంపాదకత్వాన ప్రత్యేక సంచికను ప్రచురించడానికి వాటు తీర్మానించారు.

మంగోలు-కాకినాడ తూర్పు కోస్తా రోడ్డు

అవసరమని మంత్రి శ్రీ మండలి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, సెప్టెంబరు 25 — ఒంగోలు నుంచి కాకినాడ వరకు తూర్పు కోస్తారోడ్డు నిర్మించవలసిన అవసరాన్ని గురించి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు 22వ లేదీన ఇక్కడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యాన జరిగిన సభలో పక్కాణించారు. అవసరమైన దర్యాప్తు జరిపించవలసిందిగా ఇంజనీర్లను కోరినట్టు ఆయన చెప్పారు.

40 మైళ్ళ రోడ్డును మెరుగు చేయాలని. ఈ కోస్తారోడ్డుకోసం కృష్ణా, గోదావరి, ఉప్పుటేరులపై బ్రిడ్జిలు నిర్మించాలని ఆయన అన్నారు. ఈ వంతెనలపై టాల్‌గేట్ వసూలు వసూలు చేయవచ్చునని కూడా ఆయన సూచించారు. రేపల్లె—మచిలీపట్నం మధ్య కొత్త రైలుమార్గాన్ని నిర్మించడంవల్ల ఉపయోగం వుండదని మంత్రి అన్నారు.

సభకు క్లబ్ ప్రెసిడెంటు శ్రీ డి. పట్టాభి రామారావు అధ్యక్షత వహించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ చంద్రరావు మంత్రిని ఆహ్వానించారు.

అభ్యర్థుల జాబితాను తయారు చేయడంలో ఎంప్లాయిమెంటుఎక్చేంజిలో జరుగుతున్న అవకతవకలపై ఒక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ప్రత్యామ్నాయ మార్గాలు సూచించవలసిందిగా మంత్రి కోరారు. చేపల ధరలు విపరీతంగా పెరిగిపోవడాన్ని ఆయన ప్రస్తావిస్తూ, పరిస్థితులను పట్టడానికి ప్రభుత్వం యంత్రపు పడవలను సరఫరా చేస్తుందన్నారు.

తగినన్ని చేపలు లభించేటంతలో ఇక్కడ చేపనూనె ఫ్యాక్టరీ నెలకొల్పవచ్చని శ్రీ కృష్ణారావు అన్నారు.

ఒంగోలు రేవు అభివృద్ధి చర్యలను ఆయన ప్రస్తావిస్తూ, ప్రభుత్వం 25 పడవలకు అర్హత ఇచ్చిందని తెలియజేశారు. ఒంగోలు రేవు అభివృద్ధికి స్థానికులు కూడా కృషి చేయాలని అన్నారు.

విడియాల చంద్రశేఖరరావు వందనసమర్పణ చేస్తూ, స్థానిక పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, ప్రెస్ క్లబ్బుకు స్థలం మంజూరు చేయాలని కోరారు.

ఇండియాలో ప్రతి రోజు దాదాపు 140 కోట్ల నీటిలు ఉత్పత్తి అవుతుండగా కార్మికులు సాధిస్తున్న మొత్తం 110 కోట్ల రూపాయల మేరకు వేతనాలను పొందుతున్నట్టు మార్క్సిస్టు వాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ తెలియజేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, సెప్టెంబరు 25— కడపిన జూన్ నెలలో ఆంధ్ర యూనివర్శిటీవారు నిర్వహించిన డిగ్రీ పరీక్షలలో కృతార్థులైనవారి రిజిస్టర్ నెంబర్లు:

ఎం.ఎస్‌సి. డిగ్రీ పరీక్ష

అప్లయిడ్ మేథమెటిక్స్ (ప్రీ వియస్)

ప్యాసైనవారు: 148 50 52 53 55 56 57 61 62 63 65 65-ఎ 67 68 69 70 71 75 76 77 79 83 84 87 89 90 91 94 96 97 201 07 06 11 14 16 17 21 61 62

181 196 204 212 నెంబర్లు కల్గిన అభ్యర్థుల పలితాలను తరువాత ప్రకటిస్తారు.

ఎం. ఎ. డిగ్రీ పరీక్ష బ్రాంచి IV (ప్రీవియస్)

ప్యాసైనవారు: 349 50 54 55 56 57 60 61 62 63 64 65 1545 546 47 48 49 50 56.

351 353 359 నెంబర్లు కల్గిన అభ్యర్థుల ఫలితాలను తరువాత ప్రకటిస్తారు.

పంద మంది స్వాతంత్ర్య యోధులకు పెన్షన్

పశ్చిమ గోదావరి జిల్లాలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 25 — పశ్చిమ గోదావరి జిల్లాలో పంద మంది స్వాతంత్ర్య యోధులకు పెన్షన్లు మంజూరు అయినట్టు అధికారులనుంచి ఉత్తరువులు వచ్చినట్టు తెలుస్తున్నది. ఈ పెన్షన్ పంద మంది రెండు వందల రూపాయల వరకు వుంది.

ఏలూరులో సాహిత్య సభ

ఏలూరు, సెప్టెంబరు 25—మొన్న ఇక్కడి జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యాన జిల్లా జడ్జి శ్రీ జి. రామానుజులు నాయుడు అధ్యక్షతన స్థానిక సి.ఆర్. రెడ్డి కాలేజి ఆంధ్ర శాఖ అధ్యక్షులు శ్రీ పొట్లూరి నారాయణదాసు "కృష్ణరాయబారము"గురించి ఉపన్యసించారు

స్థానిక న్యాయవాదుల సంఘంవారు ఉపన్యాసకులని సన్మానించారు.

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి!

సాంఘికము, జానపదము, పౌరాణికము, కాల్పనికము
నూతన తరహా అత్యద్భుత ప్రయోగాత్మక చిత్రం!
నాట్యకళా చిత్రకళా
శభాష్ వీరన్న
లక్ష్మి పిక్చర్స్ — ఉస్మాన్ ఖాన్

రెండవ రోజు
పద్మశ్రీ పిక్చర్

ఇటీవలి కాలంలో కనీవిని ఎరుగని వంశధార వరదలు

శ్రీకాకుళం జిల్లాలో 200 చెరువులకు గండ్లు: వేలాది ఇండ్లు నేలమట్టం; వందల హెక్టార్ల కొబ్బరి తోటలు ధ్వంసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) శ్రీకాకుళం, సెప్టెంబరు 25—

ఈ నెల 23 వ తేదీ సాయంత్రం నుంచి వంశధార నదికి పెద్ద ఎత్తున వరదలు రావడంతో శ్రీకాకుళంజిల్లా ఇంతకుముందెన్నడు కనీవిని ఎరుగని, ఆకస్మిక ప్రమాదానికి గురైంది. తమ జీవితకాలంలో ఇంత ఉధృత స్థాయిలో జిల్లాలో వరదలు చూడలేదని వరదబాధిత ప్రాంతాలలోని వృద్ధులు చెబుతున్నారు. వరదలవల్ల 200 చెరువులకు గండ్లు పడ్డాయి. 1,000 ఇళ్ళు కూలిపోయాయి.

ఇప్పటికి 40 ఏండ్ల క్రితం ఒకసారి వంశధారకు వరద వచ్చింది కాని, ఈ స్థాయిలో లేదని వృద్ధులు చెప్పారు.

ఈసారి ఒరిస్సాలో పెనుతుపాను, వరదిళి ఫలితంగా అక్కడి నదులు ఉప్పొంగి పోయినందున, వంశధారకు కూడా పొంగు పట్టింది. వంశధార ఒరిస్సానుంచి ప్రారంభమైన నది.

కవీవిని ఎరుగని వంశధార వరదల ఫలితంగా నది కట్టల వెంటవున్న కుంటుభద్ర, పన్నవ, రామనగరం, నీరసువాడ, మతలకుడిగం, గొసర, భూమిని, సింగిడి, తల్లాడ, కోసాలి, కేవర, అక్కులతంపర, మదన పురం, సోమరాజపురం, వెంకటాపురం, హతహీరమండలం మున్నగు గ్రామాలు పీట మునిగిపోయాయి.

ఈ ప్రమాదకర పరిస్థితి గురించి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ వెంటనే రాష్ట్ర రెవిన్యూశాఖ కార్యదర్శికి సమాచారం తెలుపగా, కార్యదర్శి వెంటనే ఢిల్లీలోని రక్షణ శాఖ అధికారులకు విషయమంతా అందజేశారు. ప్రత్యేకంగా తక్షణ సహాయాలు వరదబాధిత ప్రాంతాలకు కల్పించడం జరిగింది.

డింగీలు ఏంపలసిందిగా విశాఖపట్నంలో వున్న అడ్మిరల్ కృష్ణన్‌ను కూడా కలెక్టర్ కోరారు. కొత్తూరు బ్లాక్ కేంద్రం, హడావుడి. హీరమండలం సబ్ తాలూకా కేంద్రం మిగతా జిల్లాతో సంబంధాలు లేకుండా పేరుపడిపోయాయి.

సహాయార్థం, హీరమండలం బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు (కొత్తూరు సర్కిల్) కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఒక జీపు, రెండు బస్సులు, ఒక వైర్‌లెస్ రేడియో వెంటతీసుకొని వరదబాధిత ప్రాంతాలన్నీ పర్యటించారు. ప్రమాద ప్రాంతాలనుంచి కొత్తూరు, హీరమండలం వంటి సురక్షిత ప్రాంతాలకు తరలింపడానికి ఏర్పాట్లుచేశారు.

కొత్తూరువద్ద వరద తగ్గుముఖం

కొత్తూరు, హీరమండలం ప్రాంతాలలో వరద కొంత తగ్గు ముఖం పట్టినప్పటికీ, కొద్దిమన్ను శ్రీకాకుళం, సరసన్న పేట తాలూకా ప్రాంతాలలోని పల్లపు ప్రాంతాలకు వీడు ఎక్కువగున్నది. ఈ ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించడానికి జిల్లా అధికారులు ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకొంటున్నారు. బియ్యం వగైరా నిత్యావసరాలను సరఫరాచేస్తున్నారు.

సౌకాదేశం అధికారులతో కలెక్టర్ శ్రీ పురుషోత్తమ నాయుడు పెక్కు వరదబాధిత ప్రాంతాలు సందర్శించి ప్రజలను పరామర్శించారు. కలరా వగైరా అంటువ్యాధులు ప్రబలకుండా వుండేందుకు వైద్య శిబిరాలు కూడా ఏర్పరచడం జరిగింది. పారిశుద్ధ్యానికి సంబంధించి ఇతర జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నారు.

వినోద యాత్రల మంత్రి సందర్శన కొత్త మంత్రి శ్రీ దేవానందరావు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీరాములు నాయుడు, లెజిస్లేటర్ శ్రీ కూర్మాచార్యులు వరదబాధిత ప్రాంతాలు పర్యటించారు. వీరు హీరమండలం, అరకాడ, గార మున్నగు గ్రామాలు, సమీప ప్రాంతాలు సందర్శించారు.

తమ గ్రామంలో 15 ఇండ్లు కూలిపోయినవని తురకపేట రైతులు మంత్రికి చెప్పారు. మూడు పడవలు పనిచేస్తున్నవని, తాము క్షేమంగా నక్షేమంగా కార్యక్రమాలలో లోపాలేవీ గలవని కళింగపట్నంలు చెందిన 100 మంది కళాశీలు తెలిపారని ఆర్. డి. ఓ. శ్రీ సూర్యనారాయణ మంత్రికి వివరించారు.

ఒక మృత దేహం

లక్ష్మీనరసుపేట సమీపాన గుర్తుతెలియని ఒక మృతదేహం కనుగొనబడినదని తెలుస్తున్నది.

200 చెరువులకు గండ్లు

టుపాను, వరదలవల్ల శ్రీకాకుళంజిల్లాలో 200 చెరువులకు గండ్లు పడినవి. వెయ్యి ఇళ్ళు కూలిపోయాయి. ఒక్క పెక్కరి తాలూకాలోనే 5,000 ఇళ్ళు దెబ్బతిన్నవి.

కదిలిన కొలది రోజులలో గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ లక్ష్మీదాసు, అటవీ శాఖ మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు వరద, అనావృష్టి బాధిత ప్రాంతాలు పర్యటించారు. 575 హెక్టార్లలో కొబ్బరి తోటలు కూడా దెబ్బతిని పోయినవని, జీడిపప్పు తోటలకు కూడా భారీ నష్టం వాటిల్లినట్టు పెక్కరి తాలూకా అధికారులు చెబుతున్నారు.

హీరమండలంలో వరద బీభత్సం

ప్రజలు చెట్లపై తలదాచుకుంటున్న వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 25—"మా చిన్నప్పటినుంచి ఇంతటి వరద ఉధృతాన్ని చవిచూడలేదని" 80 ఏళ్ళ వయసు ముదుసలి తమతో చెప్పినట్టు నిన్నటి వరకు శ్రీకాకుళం జిల్లాలో వరద దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించివచ్చిన పి. సి. సి. కార్యదర్శి శ్రీ చక్రపాణి నేడిక్కడ అన్నారు. ఆయన నేటి ఉదయం పత్రికా ప్రతినిధులతో చూడ్డుతూ, తాము గార వందరాయపేట సమితిలోని పెక్కు గ్రామాలలో పర్యటించి వరద బీభత్సాన్ని చూసివచ్చామని చెప్పారు.

ఆయన పంచాయతీ అధికారులు, బి. డి. ఓ. లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తదితర అధికారులతో సంప్రతించారు.

23 వ తేదీ వగలు వరదనీరు పొంగడం ప్రారంభమయిందని. సాయంత్రం అయిదింటికి ఉధృత రూపానికి వచ్చిందని ఆయన చెప్పారు. ఎగలు గనుక ప్రజలు కొంతవరకు సురక్షిత ప్రాంతాలకు చేరుకోగల్గారని. అదే వరద రాత్రి వచ్చినట్లయితే జననష్టం విపరీతంగా జరిగివుండేదని శ్రీ చక్రపాణి అన్నారు.

కళింగపట్నం పందు వరదల తాకిడి వుందని, పొలాలన్నీ వరదనీటిలో మునిగి వున్నాయని ఆయన చెప్పారు. వంశధార నది నుంచి అచుపెళ్ళు వెడల్పున వరదలు వున్నాయని అన్నారు. నిన్నటి మధ్యాహ్నం వరకు ఎట్టి ప్రాణనష్టాలు జరగలేదని తెలుస్తున్నది.

హీరమండలం ప్రాంతం పూర్తిగాను, నర్సీపట్నం, కొత్తూరు, అమదాలవలస, గార సమితులలో కొన్ని ప్రాంతాల వరకు గార ఏట మునిగిన ప్రాంతాలలో కళాశీలతో యాయి.

అత్యుతపురం, కుత్యనుల్లి, నగరి కటకం, శ్రీముఖలింగం, నెరగాం, లక్ష్మీ నరసిపేట, నరసువాడ, కర్రజాడ గ్రామాలలో ప్రజలు వరదలవల్ల ప్రాణాలు అరచేతపట్టి చెట్లపై తలదాచుకుంటున్నారని శ్రీ చక్రపాణి చెప్పారు.

ఛిరి, రూరంకి, చెర, బారచెల్లి, పోలర్ల పాడు, కరిమిల్లి పేట గ్రామాలకు ఒకప్రక్క వంశధారనది, మిగిలిన మూడువైపుల వరద నీరు వుంది. ఇతర ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి.

ఈ ప్రాంతాలలో సహాయక చర్యలకు కలెక్టరు డాంబులను నియమించే వారికి భత్యం చెల్లిస్తున్నారని శ్రీ చక్రపాణి చెప్పారు. ఇప్పటికి నాలుగు "డింగల"ను పెట్టించారని ఆయన చెప్పారు. నౌకాదళం అధికారులు, కలెక్టరు, ఇతర అధికారులు 24 గంటలు పనిచేస్తున్నారన్నారు.

40 గ్రామాలకు వరదతాకిడి తగిలిందని 25 వేలమంది వరదలకు లోనయ్యారని శ్రీ చక్రపాణి అన్నారు.

వందల నష్టం ప్రస్తుతం అంచనా వేయడం కష్టమని కలెక్టరు అన్నారు. 23, 24 తేదీలలో వరద ప్రాంతాల ప్రజలకు ఆహార పదార్థాలు, నిత్యం పంచిపెట్టినట్టు ఆయన చెప్పారు.

సింగవరం, గార ప్రాంతాలలో యువజన కాంగ్రెసు కార్యకర్తలు ఉన్నతమైన సేవ చేస్తున్నట్టు శ్రీ చక్రపాణి తెలియజేశారు.

సహాయక చర్యల నిమిత్తం పంద "డింగీలు" కావాలని కలెక్టరు తెలియజేసినట్టు ఆయన చెప్పారు. దీనికోసం రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ కరియప్పను కోరగా, అవి ఏంపలడానికి ఆయన అంగీకరించారు.

24 ఉదయంనుంచి వరద కొంచెం తగ్గుముఖం పడుతున్నట్టు తెలుస్తున్నది.

కలెక్టరు సహాయక కార్యక్రమాలకు హెలికాప్టర్లు కూడా అవసరమని కోరారు.

కాంగ్రెసు సంస్థా వ్యవహారాలను గురించి శ్రీ చక్రపాణి మాట్లాడుతూ, తమ సంస్థలో గ్రామ కమిటీలు ఆఖరువని అన్నారు. రెండువేల జనాభాగలిగి, 25మంది ప్రాథమిక సభ్యులున్నచోట సిటీకమిటీ లేక వార్డు కమిటీలుంటాయని ఆయన తెలిపారు. సిటీకమిటీకి ఒకే ఒక ప్రతినిధి వుంటాడు.

బ్లాకు కమిటీలకు కనీసం 625 మంది ప్రాథమిక సభ్యులు, 25 మంది క్రియాశీల సభ్యులు వుండాలని ఆయన చెప్పారు. ఈ కమిటీలనే పి. సి. సి. ప్రతినిధి నియోజక వర్గం అంటారు.

దీనికి ఎన్నికయ్యేవారు పి. సి సి. జనరల్ కౌన్సిల్ సభ్యులవుతారు.

పార్టీ ఎన్నికలు నవంబరు ఆరు నుంచి డిసెంబరు 10 వరకు జరుగుతాయని శ్రీ చక్రపాణి తెలిపారు. 10 నాటికి డి.సి.సి. పి. సి. సి. కి అధ్యక్ష పదవికి, ఎ.ఐ.సి.సి. అధ్యక్ష ఎన్నికలు పూర్తవుతాయని ఆయన చెప్పారు. ఎ ఐ.సి.సి ప్రతినిధుల కోసం పి. సి.సి సభ్యులలో ఎనిమిదవ వంతు వుంటుందని ఆయన చెప్పారు.

బ్రిటిష్ మంత్రివర్గంలో కామన్ మార్కెట్టు వ్యవహారాల మంత్రి శ్రీ జియోఫ్రి రిప్పన్ మొన్న న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధీతో చర్చలు జరిపినప్పటి ఫోటో

ప్రపంచ ద్రవ్యనిధి సంస్థ పంపిణీ వ్యవస్థలో సమగ్రమైన మార్పులు

—అవసరమని వర్ధమాన దేశాల సూచన

వాషింగ్టన్, సెప్టెంబరు 25—

ప్రస్తుతంవున్న రూపంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐ. ఎం. ఎఫ్.) ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వర్ధమానదేశాల పూర్తి ప్రాధాన్యం గుర్తించ నిరాకరిస్తున్నదని. ఈ ధోరణి మారాలని, సంస్థనుంచి ఆయాదేశాలు నిధులుపొందే ప్రత్యేక హక్కుల విషయంలో (పేపర్ గోల్డ్ డిస్ట్రిబ్యూషన్) సమూలమైన మార్పులురావాలని ప్రపంచంలోని వర్ధమానదేశాలు నిన్న కోరాయి.

ఈ "పేపర్ గోల్డు" (కాగిత్తీ రూపంలో వున్న బంగారం. దానినే స్పెషల్ డ్రాయింగ్ రైట్ అనికూడా అంటారు)ను వచ్చే రెండేండ్లలో తగినంత ఎక్కువగా కొత్తగా మంజూరు చేయాలని ఈ దేశాలు కోరాయి.

ప్రస్తుతపు అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ దేశాలకు నిధుల పంపిణీ విషయంలో అనుసరిస్తున్న ఎద్దితులవల్ల వర్ధమాన దేశాలు అసంతృప్తి వెల్లడించాయి.

ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచం ద్వాంకి సంయుక్త వార్షిక సమావేశం సందర్భంగా ఇక్కడ సమావేశమైన 24 వర్ధమాన దేశాల ప్రతినిధులు చెలువరించిన ప్రకటనలో వర్ధమాన దేశాల పరిస్థితి పేర్కొని వుంది.

"పేపర్‌గోల్డ్"కు కొత్తగా తగినంత పరిమాణంలో మంజూరుచేయవలసిన తక్షణ అవసరం వున్నదని అంగీకారం చేరినదని 24 దేశాల ప్రకటనలో వుంది.

ప్రస్తుతం వున్న పేపర్ గోల్డ్ పంపిణీ వ్యవస్థ "సంపన్నదేశాల నిధులను మరింతగా పెంచడానికి మాత్రమే తోడ్పడుతున్నద"ని ఈ ప్రకటనలోవుంది.

ఇండియా వ్యూహానికి మెక్‌నమారా సమ్మతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— సంపదను సరైన పద్ధతులలో పంపిణీచేసే వ్యవస్థ లేనప్పుడు ఆర్థికాభివృద్ధివల్ల ప్రజా బాహుళ్యానికి పనిబాధే ప్రయోజనం వుండదన్న ఇండియా సరికొత్త "ఆర్థికాభివృద్ధి వ్యూహాన్ని" ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు మెక్‌నమారా ప్రశంసించారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ—ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశంలో మాట్లాడుతూ, మెక్‌నమారా పై విధంగా సమ్మతించారు. ఈ సమావేశం వాషింగ్టన్‌లో జరుగుతున్నది.

పంపిణీ వ్యవస్థకు ప్రాధాన్యంయివ్వడం కన్నా ఇతోధికమైన సాంఘిక సమానత్వం సాధనాల అమలుకు మరొక హేతుబద్ధమైన ప్రత్యామ్నాయంలేదని ఆయన అన్నాడు.

పేద ప్రజల సముద్ధరణకు సంబంధించిన పథకాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వకపోతే, నిర్ణీత కాలంలో దారిద్ర్యం నిర్మూలన కార్యక్రమంలో చెప్పుకోదగిన ప్రగతి సాధించడం సాధ్యపడదని మెక్‌నమారా అన్నారు.

ఉత్సాహంతో పెట్టుబడులుపెట్టి, పరిశ్రమలు నిర్మించడానికి ప్రోత్సాహం కల్పించాలంటే అదాయాలలో పెద్ద వ్యత్యాసాలు అనివార్యమని కొందరు సూచిస్తున్నారని, కాని ఇది ప్రజ్ఞింతరగ్గ అంశమని ఆయన అన్నారు.

వర్ధమాన దేశాలపై ఋణభారం విపరీతంగా పెరిగిపోతున్నదని మెక్‌నమారా అన్నారు.

ప్రస్తుతం వర్ధమాన దేశాల ఋణం రు. 54,750 కోట్లు అని ఆయన అన్నారు. దీనిపై ఏటా చెల్లింపవలసిన వడ్డీలు 5,110 కోట్లు.

వడ్డీలు 1970 లో 18 శాతం పెరిగాయని. 1971 లో ఇవి 20 శాతానికి పెరిగాయని ఆయన అన్నారు. ఇది 1960 తో పోల్చితే రెట్టింపు పెరుగుదల అని అన్నారు.

ఈ శతాబ్దం చివరికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

ఈ శతాబ్దం చివరికి ప్రపంచం ఆర్థిక వ్యవస్థ అవకాశాలు ఎలా వుండనున్నాయి? "వచ్చే 20 ఏండ్లలో సంపన్న దేశాలలో ప్రజలు మరింత సంపన్నులుగా వుంటారు. పేద దేశాలలోనివారు మరింత పేదలుగా మారుతారు" అని మెక్‌నమారా అన్నారు.

వర్ధమాన దేశాల ప్రజల తలసరి ఆదాయం 1972 ధరల స్థాయి ప్రకారం ఏడాదికి రు. 58,400 లు వుంటుంది. కాగా ప్రజా బాహుళ్యానికి దక్కేది మాత్రం తలకు ఒక్కంటికి ఏడాదికి సగటున రు. 1400 లు మాత్రమేనని మెక్‌నమారా అన్నారు.

ఈ శతాబ్దం చివరికి పేదవారి సంఖ్య 225 కోట్లకు చేరుతుందని. వీరిలో 80 కోట్ల మందికి తలఒక్కంటికి 100 డాలర్లలోపే దొరుకుతుందని అన్నారు.

ద్రవ్యనిధి సంస్థ డైరెక్టర్ పదవి

వాషింగ్టన్, సెప్టెంబర్ 25— అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా పియరీ స్పీబర్ తిరిగి ఎన్నిక కావడానికి అనుకూలంగా ఎన్నికను జరుపనీయకుండా చేయనున్నట్టు.

అమెరికా నిర్ణయానికి ఇది విరుద్ధంగా వుంది.

శ్రీనగర్‌కు టెలివిజన్ సౌకర్యాలు

శ్రీనగర్, సెప్టెంబరు 25— శ్రీనగర్‌కు చుట్టుపట్ల అనుమేళ్ళరోపు ప్రాంతాలలో ప్రజలకు టెలివిజన్ సౌకర్యాలు ఏర్పడినాయి.

ఆ ప్రాంతంలో టెలివిజన్ స్టూడియో నిర్మిస్తున్నారు.

సిరియాకు రష్యన్ సైనిక సిబ్బంది, ఆయుధాలు

డమాస్కస్‌కు విమానాలలో చేరవేత: అమెరికా రక్షణ మంత్రి ఆందోళన

వాషింగ్టన్, సెప్టెంబరు 25—

సైనిక సిబ్బందిని, యుద్ధ పరికరాలను సోవియెట్ యూనియన్ విమానాల ద్వారా సిరియాకు చేరవేస్తున్నట్టు అమెరికా రక్షణ మంత్రి మెల్విన్ లాయర్డ్ ప్రకటించారు. ఈ పరిణామం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఏడాది వేసవి కాలంలో ఏ కొలదిమందో మినహా మిగతా సోవియెట్ సైనికులను, సాంకేతిక నిపుణులను ఈజిప్టునుంచి ఉపసంహరించుకున్న తరువాత, పశ్చిమాసియాలో తమ ప్రభావాన్ని పెంపొందించుకోవాలన్న రష్యా వాంఛను ఈ లాడా పరిణామం నిరూపిస్తున్నదని "పెంటాగన్" అధికారులు తెలిపారు.

అయితే, ఈ పరిణామం గురించి ఓపెన్‌గా వ్యాఖ్యలు చేయడం ఇప్పుడిప్పుడే తొందరపాటు కాగలదని అనుకుంటున్నారు.

రష్యన్ విమానాలు డమాస్కస్ సమీపాన విమానాశ్రయాలలో దిగుతున్నవని లాయర్డ్ చెప్పారు.

అసియన్ల సమష్టి భద్రతకు వ్యవస్థ

అఖిలభారత శాంతి మహాసభ సూచన

కలకత్తా, సెప్టెంబర్ 25—ఆసియన్ల సమష్టి భద్రతకు ఏర్పాట్ని రూపొందించవలసిన స్థాయికి ఆసియా పరిస్థితి పరిపక్వం అందని అఖిలభారత శాంతి సమైక్యతా కాంగ్రెసు భావించింది.

కాంగ్రెసు అయిదు రోజులపాటు ఇక్కడ సమావేశమై ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

డాలర్ అధిక్యత పడిపోవడంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న అమెరికా సామ్రాజ్యవాద ధోరణిని పెంచుకొంటున్న దృష్ట్యా ఈ సమష్టి వ్యవస్థ అవసరమని ఆ సభ భావించింది.

మైసూరు గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా సెప్టెంబర్ 24 వ తేదీన మాట్లాడుతూ, మానవ జీవితాన్ని మరింత ప్రయోజనదాయకం, శాంతియుతం కావించడానికి అన్ని మతాలు పరస్పరం సహకరించుకొనాలని కోరినట్టు బెంగుళూరు వార్త.

పశ్చిమ జర్మన్ విలేకరి పాక్‌నుంచి బహిష్కరణ

రావల్పిండి, సెప్టెంబరు 25 — పశ్చిమ జర్మని వారపత్రిక "దెర్ స్పయిగెల్" విలేకరి కరల్ రోబిరో ప్రెస్సెర్‌ను పాకిస్తాన్ బహిష్కరించింది.

పాకిస్తాన్ గురించి దురూహతో అసమంజసమైన వార్తలు పంపినాడన్న ఆరోపణపై ఈ చర్య గైకొన్నది.

పాకిస్తాన్ కాలమానం ప్రకారం నేటి ఉదయం పన్నెండింటలలోగా దేశం వదలి వెళ్ళాలని ప్రభుత్వ ఉత్తర్వులో వుంది.

విపణివీధి

విజయవాడ

విజయవాడ, సెప్టెంబర్ 25—

బులియన్ మార్కెట్

వెండి 1 కి. గ్రా.	505-00
వెండి 10 గ్రా.	5-10

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	450-00
పాలకొల్లులో	420-00
అమలాపురంలో	410-00

ధాన్యం

అక్కుపు	100 కి. గ్రా.	79-33
నెంబర్లు		—

బియ్యం

అక్కుపు	100 కి. గ్రా	128-00
నెంబర్లు		140-00

అపరాలు

కందులు		150-00
మినుములు	(కొత్తవి)	210-00
పెసలు		160-00
శనగలు		128-00
పేరుశనగకాయ		—
పేరుశనగ పప్పు		—
పేరుశనగ మానె		510-00
ధనియాలు		162-50

మద్రాసు మార్కెట్టు

(ఓపెనింగ్)

మద్రాసు, సెప్టెంబర్ 25—

పేరుశనగపప్పు	200-00
పేరుశనగమానె	460-00
పేరుశనగపిండి	53-00

"పారిశ్రామిక అశాంతిని ప్రభుత్వం సహించదు"

కేంద్ర కార్మికమంత్రి ఖాడిల్కర్ హెచ్చరిక

పూనా, సెప్టెంబర్ 25—

ఉత్పత్తి పెంపుదల విషయంలో కార్మికులనుంచి ఆశించిన విధంగా ప్రోత్సాహం రాకపోయినట్టయితే, ఆర్థిక విషయాలలో కొంత క్రమశిక్షణను హామీగా పారిశ్రామిక సంబంధాల చట్టాలను గట్టిగా అమలుచేయడం జరుగుతుందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ నిన్న ఇక్కడ చెప్పారు.

విలేకరులతో మాట్లాడుతూ, కార్మిక సంఘాలలో పోటీ కొనసాగింపును, తత్ఫలితంగా అశాంతిని ప్రభుత్వం సహించజాలదని ఆయన చెప్పారు.

కార్మిక వాయకులు ఆందోళన మన సత్వాన్ని విడనాడాలని కేంద్రమంత్రి అన్నారు.

కనీస బోనసను 8.33 శాతానికి పెంచడంద్వారా కార్మిక అనుకూల విధానాన్ని ప్రభుత్వం ప్రదర్శించింది. అందువల్ల, జాతీయ ఆర్థికవనర్నిర్మాణం నవాల్‌ను స్వీకరించవలసిన బాధ్యత కార్మికవర్గంపైన వుందని శ్రీ ఖాడిల్కర్ చెప్పారు.

ఉత్పత్తి రేట్ల పెంపుదలకు కార్మికులు గట్టిగా కృషిచేసినప్పుడే, బోనస్ విధానాన్ని వ్యతిరేకించేవారి నోరు మూయించగలమని ఆయన అన్నాడు.

సమ్మెలను నిషేధించాలనిగాని, వేతనాల స్తంభనగాని ప్రభుత్వం ఉద్దేశంకాదని. అయితే, ఆందోళన, కోర్కెలు పెలిబుచ్చడం వంటి పద్ధతుల విరుపయోగాన్ని కార్మికులు గుర్తించవలసినసమయం వచ్చిందని శ్రీ ఖాడిల్కర్ పునరుద్ఘాటించారు.

తక్కువ ఆదాయం వచ్చే వర్గాలలో అసంతృప్తి రేగించడానికి ప్రభుత్వం త్వరలో వేతనాలు—ధరలు—ఆదాయం విధానాన్ని రూపొందిస్తుందని ఆయన చెప్పారు.

బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఎయిర్‌లైన్స్‌వంటి పెద్దసంస్థలు చెల్లిస్తున్న అధిక వేతనాలను న్యాయమైన స్థాయికి తగ్గిస్తామని, ధరలను అదుపు చేయడానికి మిక్కిలి చొరవతీసుకోలు ప్రారంభిస్తామని, వ్యక్తి గరిష్ఠ ఆదాయంపై ఒక పరిమితి వుంటుందని శ్రీ ఖాడిల్కర్ చెప్పారు.

రైలు ఆలస్యమైతే చార్జి తిరిగి చెల్లింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—ప్రయాణంలో రైళ్లు మిక్కిలి వేగంగా వెళ్ళే "మెయిల్ ఎక్స్‌ప్రెస్" ఒక గంట కంటె అధనంగా నిముషం ఆలస్యంగా వచ్చినప్పటికి, ఇపుడు రైళ్లలో చార్జీలో కొంతభాగం తిరిగి చెల్లిస్తాయి.

ఈ విధంగా తిరిగి చెల్లించే మొత్తం. చార్జీలో మూడవ వంతు వుంటుంది.

ఈ రైలు ఎప్పుడు ఆలస్యం లేకుండా నడుస్తుంది. అయితే గతవారం ఉద్యోగులు సమ్మెబాట పడిన ఉద్యమం జరపడంవల్ల కొన్నిసార్లు ఈ రైలు ఆలస్యంగా వచ్చింది.

వైద్య నిపుణుల రాక

చర్మ వ్యాధులు, ఆస్త్మా, సరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (అర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. కామెర, బొల్లి, తెల్లపచ్చు, మేహమచ్చలు, సబామేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్ముకాసం, సరములు బలహీనత, ధాతు బలహీనత, జీవితి సుఖం లేనివారు వెంటనే మా వైద్యులను సంప్రతించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించే వేళ : ఉ॥ 8 నుండి సా॥ 4 వరకు—సంప్రతింపునకు ఫీజు రు. 3-00

ప్రతి నెల	బసచేసే ప్రదేశం
26	ఒంగోలు—హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు — శ్రీ కొమల లాడ్జి, జె. జి. వీధి.
28	తిరుపతి—హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ పక్క.

Karthikeya Vaidyasalai,
PALANI. Tamil Nadu.

Printed and Publishedby K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10, Editor : Narla Venkateswara Rao